# బాధ్యత గల నాయకత్వం

(గీతామార్గంలో ఒక ప్రయాణం)




ఆంగ్లమూలం:

**శ్రీ జి. నారాయణ గురూజీ విరచితం**

"The Responsible Leadership (A Journery Through GITA)"

ఆంధ్రానువాదం:

**డా|| వి.వి.యల్. నరసింహారావు**



ప్రచురణ:

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని, కరీంనగర్ జిల్లా

పిన్: 505 184

ఫోన్: 08729-258439

1. ఉత్సాహపరిచే నాయకత్వం
2. ప్రస్తుత నిజస్థితి
3. ఒకరి కొకరు ఊతం
4. ఆదర్శ నాయకత్వం
5. పనిచేసే నాయకుడు
6. సాధు బోధకుడు
7. ఉపద్రవంనుండి ఉదయించే నాయకత్వం
8. ధర్మ సంస్థాపన
9. జ్ఞానాగ్ని
10. విద్య
11. అంకితభావం కల అధినాయకుడు
12. నిస్సందేహ నిర్ణయం
13. సంపూర్ణమైన ఏకాగ్రత
14. ఉత్తమ స్నేహితుడు
15. తాదాత్మ్యం చెందిన నాయకత్వం
16. పున ర్విశ్వాసం కలిగించే నాయకత్వం
17. విలువలను సమకూర్చే నాయకత్వం
18. ఉన్నత దృష్టి
19. పాత్ర నిర్వహణ
20. సంక్షేమం
21. ప్రయత్న పూర్వక సమర్పణం
22. దర్శనం
23. శ్రద్ధ - ప్రేమ
24. హృదయపూర్వక నాయకత్వం
25. స్వేచ్ఛాధికారం ప్రసాదించటం
26. చివరి సూచన
27. విజయవంతమైన సమాజం

ఈ యిరువది ఏడు నాయకత్వ గుణములు కలిసి ఎగురుచున్న యిరువది ఏడు బలాక పంక్తుల వలె ఒకటికి ఒకటి పరస్పరముగా సహకరించుకొనుచు ప్రతిగుణము, నాయకత్వము మరియు సంఘ సభ్యుల గుణముల కలయిక వలె విహరించుచుండును.

# బాధ్యత గల నాయకత్వం

(గీతామార్గంలో ఒక ప్రయాణం)




ఆంగ్లమూలం:

**శ్రీ జి. నారాయణ గురూజీ విరచితం**

"The Responsible Leadership (A Journery Through GITA)"

ఆంధ్రానువాదం:

**డా॥ వి.వి.యల్. నరసింహారావు**



ప్రచురణ:

**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని, కరీంనగర్ జిల్లా

పిన్: 505 184

ఫోన్: 08729-258439

# బాధ్యత గల నాయకత్వం

(గీతామార్గంలో ఒక ప్రయాణం)

*ఆంగ్లమూలం:*
**నారాయణ**

*ఆంధ్రానువాదం:*
**డా॥ వి.వి.యల్. నరసింహారావు**


*ప్రథమ ముద్రణ:* నవంబర్, 2005

*ప్రతులు:* 1000

*వెల:* అమూల్యం

*గ్రాఫిక్స్:*
**బి. వెంకటరమణ**

*ముద్రణ:*
**సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్**
4-6-143, తిలక్‌రోడ్, కరీంనగర్. (ఆం.ప్ర)
ఫోన్: 0878-2243026

*ప్రకాశకులు:*
**శ్రీ సీతారామ సేవాసదన్**
మంథని-505 184, కరీంనగర్ జిల్లా. (ఆం.ప్ర.)
ఫోన్: 08729-258439

# విషయసూచిక


★ ప్రకాశకీయము - యస్. లక్ష్మణ్‌రావు,
కార్యవర్గ సభ్యులు, శ్రీ సీతారామ సేవాసదన్ .............. i

★ అంకితం - నారాయణ .............................. iii

★ కృతజ్ఞత - నారాయణ ............................. iv

★ అభిస్పందన - డా॥ సి. నారాయణరెడ్డి ................. v

★ ఆచరణాత్మక వేదాంతం - ఆచార్య యస్వీ. రామారావు ...... vii

★ సమర్పణ - యతీంద్రశర్మ ........................ xi

★ ఆకాంక్ష - స్వామి జితాత్మానంద ................... xii

★ గ్రంథ ప్రయోజనం - శ్రీ కె.కె. ఝుంఝున్‌వాలా ......... xiv

★ స్వామి చిన్మయానంద లేఖ ........................ xv

★ గ్రంథకర్త స్పందన - శ్రీ గట్టు నారాయణ గురూజీ ......... xvi

★ ఆంధ్రీకర్త ఆత్మస్పందన - డా॥ వి.వి.యల్. నరసింహారావు .. xviii


**బాధ్యత గల నాయకత్వం (గీతామార్గంలో ఒక ప్రయాణం)**


I. ఉత్సాహపరిచే నాయకత్వం ........................ 1

II. ప్రస్తుత నిజస్థితి ............................. 3

II. ఒకరి కొకరు ఊతం ............................ 5

IV. ఆదర్శ నాయకత్వం ............................ 7

V. పనిచేసే నాయకుడు ............................ 9

VI. సాధు బోధకుడు ............................... 11

VII. ఉపద్రవంనుండి ఉదయించే నాయకత్వం ............. 13

VIII. ధర్మ సంస్థాపన .............................. 15

IX. జ్ఞానాగ్ని .................................... 17

X. విద్య ........................................ 19

XI. అంకితభావం కల అధినాయకుడు. . . . . . . . . . . . . . . 21

XII. నిస్సందేహ నిర్ణయం. . . . . . . . . . . . . . . . . . . . . . . 23

XIII. సంపూర్ణమైన ఏకాగ్రత. . . . . . . . . . . . . . . . . . . . . 25

XIV. ఉత్తమ స్నేహితుడు. . . . . . . . . . . . . . . . . . . . . . . 27

XV. తాదాత్మ్యం చెందిన నాయకత్వం. . . . . . . . . . . . . . . . 29

XVI. పున ర్విశ్వాసం కలిగించే నాయకత్వం. . . . . . . . . . . . 31

XVII. విలువలను సమకూర్చే నాయకత్వం. . . . . . . . . . . . . . 33

XVIII. ఉన్నత దృష్టి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .35

XIX. పాత్ర నిర్వహణ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . .37

XX. సంక్షేమం. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .39

XXI. ప్రయత్న పూర్వక సమర్పణం. . . . . . . . . . . . . . . . . .41

XXII. దర్శనం. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .43

XXII. శ్రద్ధ – ప్రేమ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .45

XXIV. హృదయపూర్వక నాయకత్వం. . . . . . . . . . . . . . . . 47

XXV. స్వేచ్ఛాధికారం ప్రసాదించటం. . . . . . . . . . . . . . . . 49

XXVI. చివరి సూచన. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .51

XXVII. విజయవంతమైన సమాజం. . . . . . . . . . . . . . . . . .53

★ 'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు
జీవిత – సాహిత్య విశేషాలు . . . . . . . . . . . . . . . . . . 56

# ప్రకాశకీయము

బ్రహ్మశ్రీ గట్టు నారాయణ గురూజీ గారు మంథని వాస్తవ్యులు. వృత్తిరీత్యా పారిశ్రామికవేత్తగా ప్రస్తుతము ముంబాయిలో నివాసము ఏర్పరుచుకున్నారు. జన్మభూమి యందు గల ప్రేమతో, తన స్వగ్రామమైన మంథని యందు శ్రీ సీతారామ సేవాసదన్ అను స్వచ్ఛంద సంస్థను నెలకొల్పినారు. దాని ద్వారా అనేక సామాజిక, సాహిత్య, సేవా కార్యక్రమములను నిర్వహించుటకు పలువిధముల సహాయము ఒనకూర్చుచున్నారు.

ఈ సంస్థ ద్వారా వయోవృద్ధుల సంరక్షణ, హరితోద్యమ కార్యక్రమాలను, విద్యా వికాస కార్యక్రమాలను, బాల వికాస కేంద్రము, మహిళా వికాస కేంద్రము, బాలోధ్యానము మొదలుగాగల మరియు ఇతర సాంఘిక అధ్యాత్మిక కార్యక్రమములను నిర్వహించుటకు శ్రీ గట్టు నారాయణ గురూజీగారు మా వెంట ఉండి; తగు సూచనలు సలహాలు అడుగడుగున అందిస్తూ, మమ్మల్ని ప్రోత్సహిస్తూ, మార్గదర్శకులుగా ఉండి, పై కార్యక్రమములను నిర్వహించుటకు తోడ్పడుతున్నారు.

ఈ కార్యక్రమములలో మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య జ్ఞానమును ఒక మంథెన వారికే కాక, వివిధ ప్రాంతములలో నివసించుచున్న తెలుగు వారితో పంచుకొనుటకు వివిధ రచయితల అత్యుత్తమ గ్రంథములను ముద్రించి, ప్రచురించి అమూల్యముగా అందచేయుచున్నాము.

ఈ పరంపరలో ఆచార్య సార్వభౌమ శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, ఆచార్యరత్న శ్రీ హరి శివకుమార్ గారు, 'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు గారు, శ్రీ గజానన్ తామన్ గారు, డా॥ రంగి కమల గారు, శ్రీ శ్యాంసుందర్ గారు, శ్రీ గట్టు మధూకరశర్మ గారు, శ్రీ రామడుగు రాజేంద్రప్రసాద్ గారు, శ్రీ రాజన్నగౌడ్ గారు మరియు ఇతర రచయితల పుస్తకములను ముద్రించి ప్రకాశము చేసినాము.

శ్రీ గట్టు నారాయణ గురూజీ గారి శ్రీమదాంధ్ర భగవద్గీత, సౌందర్యలహరి, శంకరభోదామృతలహరి, శ్రీ నిర్వహణగీత పుస్తకములను చదివి తెలుగువారు చాల సంతోషించినారు.

శ్రీ సీతారామ సేవాసదన్ నిర్వహణ క్రమమును ఒక ఆదర్శవిధముగా, నిస్వార్థసేవగా, శ్రద్ధాభక్తి పూర్వకముగా మరియు కార్యదక్షతతో, కార్యనిర్వహణ కమిటిలో ఉన్న మేము నడిపించుటకు ఎల్లప్పుడు సాధన చేయుచున్నాము.

శ్రీ గురుజీగారి ఆంగ్లమూలం Responsible Leader (A Journey through Geeta) మరియు శ్రీ వి.వి.యల్. నరసింహారావుగారి అనువాద రూపము బాధ్యత గల నాయకత్వం (గీతామార్గంలో ఒక ప్రయాణం) ఔద్యోగిక, వాణిజ్య మరియు సేవా రంగాలలోని కార్యనిర్వాహక శ్రేణులకేకాక, సమాజములోని వివిధ రంగాలలో నాయకత్వ బాధ్యతలను నిర్వహించువారందరికీ ఆచరణీయమగుచున్నవి.

ఈ ఆంధ్రానువాదాన్ని మంథనివాసులేకాక తెలుగు వారందరికీ అందించే అవకాశం లభించటం మాకెంతో ముదావహం.

ఓం తత్సత్

భవదీయులు

**శ్రీ సువర్ణ లక్ష్మణ్‌రావు**

మరియు

**కార్యవర్గ సభ్యులు**

శ్రీ సీతారామ సేవాసదన్

మంథని.

# అంకితం

గీతాసందేశంలోనికి నా అంతర్దృష్టిని

ప్రసరింపజేసిన "గీతామకరంద" గ్రంథకర్త

శ్రీ **విద్యాప్రకాశానందగిరి స్వామి** వారికి

ఈ గ్రంథస్థ భావాలను అంకితం చేస్తున్నాను.

**- నారాయణ**

# కృతజ్ఞత

'శాస్త్రము, నిర్వహణము, జీవితము'

అనే వాటిని గూర్చి ఎంతో ప్రయోజనకరమైన

చర్చలను జరిపి, పరమశ్రేష్ఠమైన ప్రాచీన

భారతీయ రచనల్లో సహజసిద్ధంగా ఉన్న

నాయకత్వ నిర్వహణ విశేషాలను గూర్చి

వ్రాసేందుకు నన్ను ప్రోత్సహించిన

**స్వామి జితాత్మానందుల** వారికి

కృతజ్ఞతలు.

**- నారాయణ**

# అభిస్పందన

జ్ఞానపీఠ అవార్డు గ్రహీత **డాక్టర్ సి. నారాయణరెడ్డి** ఎక్స్.ఎం.పి.
ఎం.ఏ., పిహెచ్.డి., డి.లిట్
అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు ట్రస్టు
తిలక్ రోడ్, హైదరాబాద్-500 001. ఫోన్: (ఆ) 24753724

"విశ్వంభర తొలి వేకువలోనే వేదం పలికిన ధరణి యిది
జగములు మెచ్చిన భగవద్గీతకు జన్మనిచ్చిన జనని యిది."
అంటూ ఒక గీతంలో భారతావనిని ప్రస్తుతించాను.

వ్యాస మహర్షి సంస్కృత భాషలో రచించిన మహాభారతంలోని ఒక చిన్న ఘట్టం భగవద్గీతా ప్రవచనం. కానీ భారతమనగానే మన కళ్ల యెదుట వేయి నిలువులెత్తు నిలిచే అక్షరమూర్తి "భగవద్గీత."

శ్రీమద్భగవద్గీతలోని కొన్ని శ్లోకాల్లోని పారమార్థిక విషయాలను పరమలౌకికాంశాలతో సమన్వయిస్తూ శ్రీ జి. నారాయణగారు ఇంగ్లీషులో ఈ గ్రంథాన్ని రచించారు. దాన్ని డా॥ వి.వి.యల్. నరసింహారావుగారు ఆంధ్రీకరించారు.

భగవద్గీతలోని కొన్ని శ్లోకాలు నిత్య సంస్మరణీయమైనవి మాత్రమే కాదు ఆచరణీయమైనవి కూడా అని నారాయణగారి ఈ గ్రంథం వివరిస్తుంది.

ఈ గ్రంథంలో ఉదాహరించిన శ్లోకాలన్నీ సమకాలీన సమాజాన్ని నడిపించే కరదీపికలుగా వుండడం గమనించదగిన అంశం. ఆదర్శ నాయకత్వ స్వరూపాన్ని "యద్యదాచరతి శ్రేష్ఠః" అనే శ్లోక వివరణ ద్వారా చిత్రిస్తున్నారు నారాయణగారు. అలాగే బాధ్యతాయుత నాయకుడు ఎలా జ్ఞానసంపన్నుడు కావాలో "యస్య సర్వే సమారంభాః" అనే శ్లోకం ద్వారా ఉల్లేఖిస్తున్నారు వారు.

ఈ గ్రంథంలో ఇటు జ్ఞానయోగానికీ, అటు కర్మయోగానికీ సముచిత పీఠాలను సమకూర్చారు నారాయణగారు. భగవద్గీతలోనే మరో శ్లోకంలో "నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే" అనే ప్రత్యక్షర సత్యాన్విత నిర్వచనముంది. మరో శ్లోకంలో ఎవరయ్యా పండితులంటే జ్ఞానాగ్ని దగ్ధ కర్ములనే ఉంది.

నారాయణగారు తాము పేర్కొన్న శ్లోకాలన్నిటికీ చేసిన ఆంగ్లానువాదం, అందించిన వ్యాఖ్యానం స్పష్టతకు, నిర్దిష్టతకు కొలమానాలుగా ఉన్నాయి. అందుకు వారికి నా హార్దికాభినందన.

ఈ గ్రంథాన్ని ఆంధ్రీకరించిన మిత్రులు డా॥ వి.వి.యల్. నరసింహారావుగారు ఎంతటి కవులో అంతటి విద్యాంసులు. ఎంతటి విద్వాంసులో అంతటి విమర్శకులు. వీటికి సైదోడుగా అత్యంత సమర్థులైన అనువాదకులు. వివి.యల్.గారు పద్యరూపంలో చేసిన తెలుగు అనువాదాన్ని మూల సంస్కృత శ్లోక రచనతో పోలిస్తే అన్ని విధాలా సరితూగుతాయనే నా అభిప్రాయం. "యదా యదా హి ధర్మస్య" అనే శ్లోకానికి వారు చేసిన "ఎప్పుడెపుడు ధర్మమునకు ముప్పు కలిగి" అనే పద్యానువాదం మౌలికాత్మను అంక్షరశః ఆవిష్కరిస్తుంది. ఆ కోవలోకి చెందిన అనువాదాలే "దుఃఖపడరాని వారిపై"-, "ఉత్తముడొనర్చు సత్కర్మము-" "శ్రద్ధ గల వానికే కలుగు జ్ఞానలబ్ధి" - లాంటి అనూదిత పద్యరత్నాలు.

శ్లోకానువాదాలతో పాటు డా॥ వి.వి.యల్.గారు ఆంగ్ల వ్యాఖ్యానికి చేసిన అనువాదం కూడా పరమ పఠనీయ శైలిలో రూపొందింది. ఈ అనువాదాలు చదువుతూ వుంటే భగవద్గీతా కదళీఫలాన్ని ఒలిచి తెలుగు పాఠకుల అరిచేతుల్లో పెట్టినట్టుగా నాకు స్ఫురించింది. డా॥ నరసింహారావు గారి అనువాదశేముషికి నా సహృదభినందన.

## గ్రంథ రచయితల కృతజ్ఞత

గ్రంథ పరమార్థాన్ని, సార్థక్యాన్ని తమ 'అభిస్పందన' ద్వారా జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డిగారు అమోఘంగా ఆవిష్కరించారు.

వృద్ధికి అభివృద్ధి వంటిదేకదా స్పందనకు అభిస్పందన!, గ్రంథ రచయితల భావస్పందనకు ఈ విధంగా తమ "అభిస్పందన"ను ప్రసాదించిన డాక్టర్ నారాయణరెడ్డిగారికి మా కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

**- నారాయణ, నరసింహారావు**

**ఆచార్య ఎస్వీ రామారావు** ఎం.ఏ., పిహెచ్.డి.
డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ (రిటైర్డ్),
ఉస్మానియా విశ్వవిద్యాలయం

6-3-23/2, న్యూ బోయిగూడ,
గాంధీనగర్ (పోస్ట్), సికింద్రాబాద్-500 080.
ఫోన్: 040-27530728, సెల్: 37530728

# ఆచరణాత్మక వేదాంతం

భారతీయమైన ఆధ్యాత్మిక విజ్ఞానానికి కేంద్రబిందువు శ్రీమద్భగవద్గీత. అది సకల వేదాంతసారం. భక్తి జ్ఞానములతో నరుడిని కర్మిష్ఠిగా తీర్చిదిద్దే దివ్యమైన ఉపయుక్త సాధనం. అటువంటి గీతాసాధనాన్ని ఆలంబనగా చేసుకొని ప్రయాణిస్తున్న అవిశ్రాంత పథికుడు శ్రీ గట్టు నారాయణ.

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి ప్రసాదించిన గీతామకరందాన్ని గ్రోలి, స్వామి జితాత్మానంద ప్రేరణలో నారాయణగారు వెలువరించిన 'The Responsible Leader' (A Journery through Gita) అన్న విశిష్ట గ్రంథం చిన్మయానందస్వామి ఆశీస్సులను చూఱగొని ఆచిరకాలంలోనే చిరకీర్తిని ఆర్జించింది. బహుసంస్థల ఆచరణకు పాత్రమైన ఈ గ్రంథం ఐదు ముద్రణలు పొంది మరాఠీ గుజరాతీ భాషలలోకి కూడా పరివర్తితమైంది.

1991లో ప్రారంభమైన ఈ ఆధ్యాత్మిక యాత్ర నిరంతరాయంగా నిరంతరం కొనసాగుతూ ఉన్నది. కథాంజలి (Offerings I & II), ఉదాత్తనేత (Noble Leader), ఆంధ్రభగవద్గీత (Song Supreme), నిర్వహణగీత, అష్టావక్రగీత, నరనారాయణీయము (Humanity to Divinity) మున్నగు ఉదాత్త గ్రంథాలే అందుకు నిదర్శనాలు. అంతేకాదు 2003 సం॥లో బ్యాంకాక్‌లో (మహిడోల్ విశ్వవిద్యాలయం) జరిగిన అంతర్జాతీయ శాంతి సదస్సులో నారాయణగారు భారతీయ ప్రతినిధిగా పాల్గొనటానికి దోహదం చేసింది ఈ "బాధ్యతగల నాయకత్వం".

పారిశ్రామిక రంగంలో ప్రసిద్ధులు, బహుభాషావేత్త అయిన గట్టు నారాయణగారు నిర్వహణాశాస్త్ర (Management Science) నిష్ణాతులుగా వాసి గడించారు. నిరాశతో క్రుంగిపోతున్న సంస్థలను 'గట్టె'క్కించి తమ పేరును సార్థకం చేసుకొన్నారు. శ్రేష్ఠతా సోపానాలు పేర్చి నిర్వహణ నిపుణులకు మార్గదర్శకులై 'గురూజీ'గా మన్ననలు పొందారు.

భగవద్గీతలోని 11 యోగముల నుండి 27 శ్లోకరత్నాలను ఎన్నుకొని గీతామార్గంలో ఒక ప్రయాణంగా 'బాధ్యతగల నాయకత్వం' గ్రంథాన్ని రూపొందించారు నారాయణగారు. కార్యనిర్వహణ రంగంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆచరణాత్మకమైన వేదాంతాన్ని ప్రబోధిస్తున్నది ఈ గ్రంథరాజం.

"జ్ఞానం వల్ల నీకు అక్షర జ్ఞానము
అనుభవం వల్ల అర్థ జ్ఞానము కలుగుతాయి" (పు. 19)

"దర్శనం అసాధ్యాన్ని దర్శిస్తుంది
కర్తవ్యం దాన్ని సుసాధ్యం చేస్తుంది" (పు. 31)

వంటి సూక్తుల అధ్యయనంతో గీతాతత్త్వాన్ని జీర్ణించుకొని ఆచరణలో పెట్టగలిగితే నిర్వహణాది బాధ్యతలు గల నాయకులు ఎంతో ప్రయోజనాన్ని పొందగలుగుతారు.

ఇటువంటి విశిష్ట గ్రంథాన్ని రామదాసుగారు తెనుగించి 'వేదాంతభేరి' పత్రికలో ప్రచురించి వున్నారు కాని అది పుస్తకరూపంలో లేకపోవటంతో అందరికీ అందుబాటులో లేదు. విద్వత్కవులు, సద్విమర్శకులు శ్రీ వి.వి.యల్. నరసింహారావుగారు ఆ లోటును తీర్చి అమందానందాన్ని కలిగించారు. మూలశ్లోకానికి గట్టు నారాయణగారి భావాత్మకమైన ఆంగ్లానువాద పద్యంతోపాటు తేటతేనుగులో తేటగీతి ఛందంలో నరసింహారావుగారు పద్యాన్ని కూర్చటం ఈ ఆంధ్రీకృతికి ప్రత్యేకతను సంతరించింది. మచ్చుకు ఒక్కపద్యాన్ని చూడండి.

తద్విద్ధి ప్రణిపాతేన
పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం
జ్ఞానిన స్తత్త్వదర్శినః (IV - జ్ఞాన యో – 34)

*You may know that from seeing ones*
*Knowledgeable and experienced ones*
*By approaching and serving them*
*And with respect enquiring them.* (గట్టు.నా.)

తత్త్వవిదులైన జ్ఞానుల దర్శనంబు
చేసి, వారల నాశ్రయించి గురుభక్తి
వారికి నమస్కరించి, సంప్రశ్నచేసి
తెలిసికొనుము; వారలు నీకు తెలుపగలరు. (వి.వి.యల్.)

గురూజీ ఆంగ్ల వ్యాఖ్యానాన్ని సరళసుందరంగా సుబోధకం కావించారు వి.వి.యల్. –

*"Theory without practice is like letters without spirit and like areas without depth. Practice without theory is doing without knowing. Both theory and practice are essential for complete understanding."*

(మూలం)

"ఆచరణలేని సిద్ధాంతం అర్థంలేని జాబులవంటిది; లోతులేని ప్రదేశం వంటిది. సిద్ధాంతం లేని ఆచరణ తెలియకుండా చేసే పనివంటిది. సంపూర్ణావగాహనకు సిద్ధాఅంతాచరణలు రెండూ అవసరమే." (అను.)

అన్నం అంతా ఉడికిందనటానికి ఒక్క మెతుకు చాలు. గ్రంథం అంతా ఇదే రీతిగా హృద్యంగా సాగుతుంది.

గట్టు నారాయణ, వాసిలి వేంకటలక్ష్మీ నరసింహారావుల సంబంధం నారనారాయణుల అనుబంధం వంటిది. ఇద్దరూ విద్వద్వరేణ్యులు, విజ్ఞానఖనులు. అందుచేత ఎవరు నారాయణుడు, ఎవరు నరుడు అన్న విచికిత్సకు తవులేదు. గురూజీ అంతరంగ భావాన్ని తనదిగా చేసుకొని మూల గ్రంథానికి సన్నిహితంగా తమ అనువాదాన్ని కొనసాగించారు నరసింహారావు. ఈ సందర్భంలో 'సౌందరానందం' (పింగళి–కాటూరి) కావ్యంలోని పద్యం నాకు గుర్తుకు వస్తున్నది.

" .....................
సరసార్థ మొకడుగా శబ్ద మింకొకడయి
శబ్దార్థ సామరస్యము ఘటించి
సూత్ర మొక్కడు గాగ చిత్రణ మొక్కడై
ప్రాణవ త్త్వాత్రముల్ పాదుకొల్పి

.....................

పరమ మగు కోటికెక్కిన బంధుభావ
మిత్ర భావము విమ్మెయి మేళగించి
సృష్టి చేసితి మీ(రీ) కార్యశిల్పమూర్తి."

గురూజీ 'Humanity to Divinity' గ్రంథాన్ని 'నరనారాయణీయము" పేరుతో ఆంధ్రీకరించిన విశిష్ట పద్ధతిలోనే ఈ గ్రంథం కూడా విరచితం కావటం అత్యంత ముదావహం. సనాతనమైన తాత్త్వికభావాలకు ఆచరణరూపం కల్పించిన గురువు నారాయణ గారికీ, వాటి ప్రసారానికి దోహదం చేస్తున్న నరసింహారావు గారికీ నా అభివాదములు; అభినందనలు.

విజయదశమి
తేది: 12 అక్టోబర్ 2005 **డా॥ ఎస్వీ రామారావు**

# గ్రంథ రచయితల కృతజ్ఞత

భగవద్గీతలోని వేదాంతతత్త్వం ఆచరణాత్మకమనే అంశాన్ని గ్రంథకర్తలు వివరించిన తీరును ఆచార్య యస్వీ రామారావు గారు విశిష్టంగా విపులీకరించారు. గ్రంథ పరమార్థాన్ని, సార్థకాన్ని 'ఆచరణాత్మక వేదాంత' మనే శీర్షికతో ఇంత సుగమ సుందరంగా ప్రవచించిన ఆచార్య రామారావుగారికి మా కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

**- నారాయణ, నరసింహారావు**

# సమర్పణ

(అహమ్మదాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ **యతీంద్రశర్మ** గారు
*31-3-2000న 'Responsible Leadership' గ్రంథాన్ని ప్రచురిస్తున్నప్పుడు వ్రాసిన పీఠిక)*

శ్రీ జి. నారాయణగారు రచించిన 'Responsible Leadership' గ్రంథాన్ని మేము ప్రచురిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. గీతలోనుండి ఎన్నికచేయబడిన ప్రకరణాలలోని భావాలు ఈ గ్రంథంలో ఉన్నాయి. వివిధ జీవిత మార్గాలలో ఉన్న ప్రజల ప్రయోజనం కోసం శ్రీ జి. నారాయణగారు గీత వంటి మహోదాత్త రచన ద్వారా తాను పొందిన అనుభవావేశాలు దృష్టిలో ఉంచుకొని ఈ ఆంగ్లగ్రంథం వ్రాశారు. ఈ పుస్తకం చదవటం, ఇందులోని సందేశాలు తన అనుభవాలతో అనుసంధించుకొని చూచుకోవటం ఎంతో విలువైంది. అది తన అనుభవాలను సుసంపన్నం చేస్తుంది. ఈ పుస్తకం మొదట 1991లో వ్రాయబడింది. ప్రస్తుత సంపుటం సంపాదకత్వంలో మరికొంత ముందుకుపోయినట్లు కనిపిస్తుంది. ఈ గ్రంథానికి గుజరాతీ అనువాదంకూడా మా AMA సంస్థే ప్రచురిస్తున్నది. ఈ గుజరాతి ఆంగ్ల సంపుటాలు రెండిటినీ 9-4-2000న స్వామి అనుభవానంద సరస్వతి గారు ఒక బహిరంగ సభలో ఆవిష్కరించేందుకు దయతో అంగీకరించినారు.

మాకు ప్రేమాస్పదుడైన శ్రీ నారాయణ గురూజీ ఎంతో విలువైన ఈ గ్రంథాన్ని విస్తృత ప్రచారం కోసం మేము ప్రచురించే అవకాశం కలిగించినందుకు వీరికి మేము ఋణపడి ఉన్నాము. ఆంగ్ల గ్రంథాన్ని గుజరాతీ భాషలోకి అనువదించిన శ్రీ హస్‌ముఖ్‌భాయ్ ఉపాధ్యాయ గారికి కూడా మేము కృతజ్ఞులం.

ఈ గ్రంథ ప్రచురణ విషయంలో బాధ్యత వహించిన 'జైడస్-క్యాడిలా హెల్త్‌కేర్ లిమిటెడ్' యాజమాన్యానికి మా కృతజ్ఞతలు. ఈ గ్రంథాన్ని చదువుకొన్నవారు ఎంతో విలువైన మార్గదర్శకంగాను, ఆప్తబంధువుగాను దీన్ని భావిస్తారు.

**యతీంద్రశర్మ**
AMA అధ్యక్షులు

# ఆకాంక్ష

## స్వామి జితాత్మానంద

భారతదేశంలో సుప్రసిద్ధ నిర్వహణ నిపుణుడైన శ్రీ జి. నారాయణగారు ఇటీవలే రచించిన "గీతామార్గంలో బాధ్యత గల నాయకత్వ" మనే గ్రంథం ప్రామాణిక శ్రుతివలె పులువురు చదువరుల మనస్సులో ముద్రవేస్తుంది. 'నిర్వహణ (Management) లో నాయకత్వం' అనే అంశంతో గీత కేమి సంబంధం? శ్రీ జి. నారాయణగా రిచ్చిన వివరణలు 'వేదాంతం ఆచరణాత్మకమే' అని మనల్ని వెంటనే అంగీకరింపజేస్తాయి. కానీ నిర్వహణలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వేదాంతం జీవితంలో ఆచరణాత్మకమే.

స్వామి వివేకానందుడు చెప్పాడు – "వేదాంతం మతం లాగే విధిగా ఆచరణాత్మకం కావాలి. దాన్ని మన జీవితాల్లోని ప్రతిభాగంలోను వినియోగించుకోవాలి. అంతేకాదు; మతానికి ప్రాపంచిక జీవితానికి మధ్యనున్న మిథ్యా విభేదం నామరూపా ల్లేకుండాపోవాలి. ఎందుకంటే – వేదాంతం జీవితం పొడుగునా ఏకత్వాన్ని ప్రబోధిస్తుంది. మనం భగవద్గీత దగ్గరకు వస్తే – బహుశః గీత మీరంతా చదివే ఉంటారు; వేదాంత మార్గంలో చూస్తే అది ఉత్తమోత్తమమైన వ్యాఖ్యాన గ్రంథం. ఆశ్చర్యకరంగా – ఆసక్తికరంగా గీతాబోధ దృశ్యం యుద్ధభూమి మీద కనిపిస్తుంది. అక్కడే కృష్ణుడు అర్జునునకు వేదాంతబోధ చేస్తాడు. గీతలోని ప్రతివాక్యం తీవ్రమైన చైతన్యాన్ని మహోజ్జ్వలంగా ప్రకాశింపజేస్తుంది. గ్రంథ మధ్యభాగంలో మాత్రం శాశ్వత ప్రశాంతిని ప్రబోధిస్తుంది. *(Complete Works of Swami Vivekananda Vol 2, P 291)*

శ్రీ జి. నారాయణ గారి ప్రస్తుత గ్రంథం స్వామి వివేకానందుని భావాల అన్వేషణ, ఆవిష్కరణ. గీతలోని అనేక శ్లోకాలలో ఈ రచయిత వ్యాపార నిర్వహణాది బాధ్యతలుకల నాయకులకు ఆచరణాత్మకమైన ఉదాత్త సందేశాలను అందిచటం జరిగింది.

"క్లైబ్యం మాస్మ గమః పార్థ!" అనే శ్లోకం (II-3) లో నారాయణ గారు చదువరులకు ఎంతో ముఖ్యమైన సందేశం పలికారు. ఉపద్రవస్థితిలో ఉపయోగించే సందేశం ఇది. "పార్థ! క్షుద్ర దౌర్బల్యమెడద నెంతమాత్రము చొరనీకుము".

ఉపద్రవస్థితిలో అచంచల ధైర్యంకల ఆదర్శప్రాయుడైన నాయకుడు ధైర్యం కోల్పోయే కార్యస్థుడికి విజయపథం చూపించి ధైర్యం నింపుతాడు.

ఉత్తమ నాయకులకు అవసరమయ్యే కృష్ణ జీవిత సందేశాన్ని ఈ క్రింది మాటల్లో రచయిత నారాయణ వినిపిస్తారు.

**బాధ్యత కల నాయకుడు ఎడతెగకుండా తన పనిలోనే నిమగ్నుడై యుంటాడు.** *(V) (III-22)*

మరొక సందర్భంలో రచయిత ఒక క్రొత్త భావాన్ని కనుగొంటారు.

**"జ్ఞానం వల్ల నీకు అక్షరజ్ఞానం కలుగుతుంది.**
**అనుభవంతో నీకు అర్థజ్ఞానం కలుగుతుంది."** *(X) (IV-34)*

మరొక సందర్భంలో రచయిత ఒక ఉత్తమ సందేశాన్ని కనుగొంటారు.

**"పర్యవేక్షణ ఉత్కృష్టదర్శనం"** *(IX-10)*

ఇంకొక్కడుగు ముందుకు వేసి రచయిత ఉత్తమ నాయకులకు నూతన సందేశం వినిపించారు.

**"ప్రజాసంక్షేమం కోసం ఉత్తమనాయకులు ఫలితాల్ని సమానంగా పంచుకొంటూ జాగ్రత్త చూపుతారు".** *XX (IX-22)*

ఇంకొక సందర్భంలో రచయిత ఒక నూతన సూక్తిని బహిర్గతం చేస్తారు–

**"దర్శనం అసాధ్యాన్ని దర్శిస్తుంది.**
**కర్తవ్యం దాన్ని సుసాధ్యం చేస్తుంది."** *XXII (XI-5)*

రత్నాలవంటి ఈ సూక్తులను అధ్యయనం చేసి – ప్రపంచ ప్రసిద్ధమైన భగవద్గీత అధ్యాత్మతత్వాన్ని అవగాహనచేసుకొంటే – వ్యాపార నిర్వహణాది బాధ్యతలుగల నాయకులు ఎంతో ప్రయోజనాన్ని పొందుతారు.

ఈ గ్రంథం భారతదేశంలోనే కాక విదేశాల్లో కూడా పఠితృలోకానికి విస్తృతంగా అందాలని ఆకాంక్షిస్తున్నాను.

**- స్వామి జితాత్మానంద**

# గ్రంథ ప్రయోజనం

## శ్రీ కె.కె. ఝుంఝున్‌వాలా

కడచిన మూడు సంవత్సరాలుగా శ్రీ జి. నారాయణగారితో నాకు సన్నిహిత సంబంధం ఏర్పడింది. సుప్రసిద్ధ నిర్వహణ సలహాదారైన శ్రీ సురేష్‌పండిట్ గారితో కలసివచ్చి ఆయన తొలిగా మమ్మల్ని చూచారు. అప్పటినుండి ఆయన నాకు ఉపదేశకుడు, వేదాంతి, మార్గదర్శకుడు. ఈ సబంధంవల్ల ఆయనకు గల అనంతమైన సృజనాత్మక, ఉపదేశాత్మక, రచనా సామర్థ్యం తెలుసుకోగలిగాను. ఈ జీవిత యాత్రలో ఆయనకు అంతేవాసిని అయినందుకు నేను ఎంతో అదృష్టశాలి ననుకొంటున్నాను.

నేటి కాలపు భౌతిక ప్రపంచంలో ప్రణయ కరుణలకు సంబంధించిన ప్రాచీన బోధనలను విజయవంతంగా పునరుద్ధరించే విషయంలో గురూజీ పరమసాధనం కావటమేకాక, ఆంతరంగిక ప్రశాంతి అభ్యుదయం సాధించేందుకు తన కృషి విలువలను వినియోగిస్తున్నారు.

భగవద్గీత యుగయుగాలుగా మహాజనానికి సుస్థిరమైన ఆత్మవికాసం కల్గిస్తూ వచ్చింది. వివిధ రూపాల్లో విశిష్ట పండితులచేత వ్యాఖ్యానించబడింది. నదీగర్భం నుండి సువర్ణమూర్తుల్ని పైకెత్తినట్లు – సంబద్ధ శ్లోకాలనుండి ప్రస్తుత ప్రపంచానికి కావలసిన ఆచరణాత్మక వివరణను గురూజి ప్రసాదించారు.

ఈ పుస్తకం చిన్నదే కావచ్చు, కాని భావార్థ విషయంలో పరమ గంభీరమైంది. ఆత్మ వికాసం కలిగించే దీని అంతస్సారం గ్రహించటానికి నావరకు నేను ఎన్నోసార్లు చదువవలసి వచ్చింది. ముంబై సమైక్య నిర్వహణ స్థాపకులు ప్రచురించిన ఈ ఆంగ్ల ప్రతులు చెల్లిపోయిన కారణంగా యాష్ పరివార సభ్యులమైన మేము అమూల్యంగా అందరికీ అందజేసేవిధంగా దీన్ని ప్రచురించే చొరవ తీసుకున్నాం.

ఈ పుస్తకం చదివిన వారందరు ఇందులో అంతర్గర్భితమైన సందేశంవల్ల గొప్ప ప్రయోజనం పొందుతారని నా నిశ్చితాభిప్రాయం.

**- కె.కె. ఝుంఝున్‌వాలా**

# స్వామి చిన్మయానంద లేఖ

ఓమ్
**స్వామి చిన్మయానంద**
*25/1, అభిషేక్ కాలనీ, రేస్‌కోర్స్ సర్కిల్,*
*వడోదర–390 007.*

*శ్రీ* ***నారాయణ*** *గారికి –*
*సంపూర్ణ నిర్వహణ సంస్థాపన*
*24–బి, అంబలాల్ దోషిమార్గ్*
*ముంబై–400 023.*

*ది 23 ఫిబ్రవరి 1993*

*ధన్యాత్ముడా!*

*హరిః ఓమ్! హరిః ఓమ్! హరిః ఓమ్।*
*అభివాదములు*

*బరోడాలో ఉన్న శ్రీ యు.కె. మీనన్ గారి ద్వారా 'బాధ్యతాయుత నాయకత్వ' మనే మీ గ్రంథం చూడటం జరిగింది. బహుశః 'దివ్యగీత' (Holy Geeta) అనే నా రచన ఉజ్జ్వలమైన మీ గ్రంథాన్ని మరింత లావుచేయగలదని అనుకుంటున్నాను.*

*మద్రాసునుండి మేము ప్రచురిస్తున్న 'తపోవన ప్రసాద' మనే మాస పత్రికలో మీ పుస్తకంలోని ఒక శీర్షిక విషయాన్ని ప్రతిమాసం ప్రచురించవలసిందిగా సంపాదకులకు చెప్పటం జరిగింది.*

*ప్రేమతో, ఓమ్*
*నీ ఆత్మీయుడు*
**చిన్మయ**

*జతపరిచినది: "The Holy Geeta" ప్రతి.*
*518వ, గీతా జ్ఞానయజ్ఞం 18 నుండి 24 ఫిబ్రవరి 1993 – వడోదర.*

# గ్రంథకర్త స్పందన

## *శ్రీ గట్టు నారాయణ గురూజీ*

*"Responsible Leadership in Gita" రచన 1991లో జరిగింది. వ్రాతప్రతిగా ఉన్నప్పుడే పలువురు సహోద్యోగులు, స్నేహితులు, పండితులు ఇందలి భావాలతో సానుభూతి స్పందన పొందారు.*

*పలువురికి ప్రీతిపాత్రుడు, మూర్తీభవించిన ఆధ్యాత్మికాభిమానము అయిన శ్రీ మన్‌హర్‌భాయ్ కొఠారి 'ఇంటగ్రల్ మేనేజ్‌మెంట్ ఫౌండేషన్'కు సంబంధించిన వ్యక్తి 1991లో ఈ గ్రంథ ప్రచురణకు ఏర్పాటు చేశారు. ఆయన ఇప్పుడు కీర్తిశేషుడు. చాల తక్కువ కాలంలోనే గ్రంథప్రతులు నలుగురికీ పంచటం కూడా జరిగింది.*

*'బరోడా మేనేజ్‌మెంట్ సంస్థ'కు సంబంధించిన నేషనల్ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్ పక్షాన శ్రీ మన్‌హర్‌భాయి – 1992లో పాల్గొన్న దాదాపు 600 మందికి గ్రంథాన్ని అందజేసే ఏర్పాటు చేశారు.*

*యాష్ పేపర్‌మిల్స్ లిమిటెడ్ సంస్థయొక్క ఆదర్శప్రాయమైన ఉదాత్తనాయకుడు శ్రీ కె.కె. ఝుంఝున్‌వాలా 1996లో గ్రంథ పునర్ముద్రణ ఏర్పాటుచేసి 'గీత'లోని నాయకత్వ తత్వాన్ని సువిస్తృతంగా పలువురు అవగాహన చేసుకొనే అవకాశం కలిగించారు. 'ఆసియా బ్రౌన్ బోవేరీ లిమిటెడ్' సంస్థవారు ఏర్పరిచిన 'కస్టమర్ ఫోకస్' కార్యక్రమంలో సభ్యులందరికీ "The Responsible Leadership in Gita" గ్రంథం ఎంతో ఉపయోగకరంగా ఉన్నది. ఉపాధ్యక్షుడు మొదలుకొని షాపులోని సిబ్బందివరకు మొత్తం 1600 మందికి ప్రతులు ముద్రించి అందరికీ పంచటం జరిగింది.*

*భారతీయ ఆధ్యాత్మికానుభూతికి పునశ్శక్తి కలిగించిన యోగి మాన్యశ్రీ స్వామి చిన్మయానందులవారు – ఉత్తమ కర్మయోగి శ్రీ యు.కె. మీనన్ గారి ద్వారా ఈ గ్రంథం చూచే అవకాశం కలిగి గ్రంథాన్ని ఆశీర్వదించటమేకాక దీన్ని తమ మాసపత్రిక "Tapovan Prasad" లో సీరియల్‌గా ప్రచురించే చొరవ వెంటనే తీసుకొన్నారు. చిన్మయస్వామి వారి లేఖ కూడా ఈ గ్రంథం ముందుమాటల్లో ప్రచురించబడింది.*

1996లో మరాఠీ "గీతోక్త నేతృత్వదర్శన్"లో అనువదించి ప్రచురించినవారు ఎక్సెల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ HRD - పరిపాలన సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ ప్రభాకర్‌తోసార్. ఈ రచన మహారాష్ట్ర నిర్వాహకులు, నాయకులు అనేకులు అవగాహన చేసుకొనే అవకాశం కలిగింది. మాన్యశ్రీ విద్యాప్రకాశానందస్వాముల వారి ఆశీస్సులతో, శ్రీ ఈశ్వర్ గారి చొరవతో, శ్రీ రామదాస్ గారు దీనిని తెనిగించి 'వేదాంత భేరి' మాసపత్రికలో 'గీతలో బాధ్యతాయుత నాయకత్వ' మనే పేరుతో ప్రచురించటమూ జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్ నలుమూలలకు అందింది.

ఈ గ్రంథం ఎక్సెల్, న్యూటన్ ఇంజనీరింగ్, నిర్లేప్, యాష్ పేపర్స్ లిమిటెడ్ ఇంకా అనేక ఇతర సంస్థల కార్మిక కేంద్రాల్లో అధ్యయన గ్రంథంగా ఉపయోగపడింది. ప్రసిద్ధ శిక్షకుడు, సంఘసేవానిరతుడు అయిన శ్రీ సురేశ్ పండిట్ గారు తన కార్యక్రమాల్లో ఈ గ్రంథాన్ని విశేషంగా వినియోగించుకొన్నారు.

నూతన సహస్రాబ్ది సందర్భంగా శ్రీ కె.కె. ఝుంఝున్‌వాలాగారు మనదేశంలోని యజమానులకు, నాయకులకు వినియోగపడేట్లు ఈ గ్రంథాన్ని సొంతంగా 2000 ప్రతులు ప్రచురించటం జరిగింది. ఇప్పుడు అహమ్మదాబాద్ మేనేజ్‌మెంటు అసోసియేషన్ అధ్యక్షుడైన శ్రీ యతీంద్రశర్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరైన శ్రీ కె.కె. నాయర్ గార్ల బాధ్యతాయుత నాయకత్వపు చొరవతో "The Responsible Leader (A Journery through Gita)" అనే పేరుతో గ్రంథరూపంలో బహిర్గతం చేయటం ఎంతో హృదయంగమంగా ఉన్నది.

గీతామార్గంలో బాధ్యత గల నాయకత్వ తత్వాన్ని పరివ్యాప్తం చేసేందుకు కృషిచేసిన ఉదారనాయకు లందరికీ నా ప్రగాఢ కృతజ్ఞతాంజలి.

అద్భుతమైన నూతన ద్విసహస్రాబ్దికి, భవిష్యత్కాలానికి స్వాగతం పలుకుతూ పవిత్రులోకానికీ, ఆచరణసిద్ధులకూ శుభాకాంక్ష లందిస్తూ.

ప్రేమ ప్రకాశాలతో

**నారాయణ**

# ఆంధ్రీకర్త ఆత్మస్పందన

**'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు,** M.A., Ph.D.
రిటైర్డ్ డైరెక్టర్, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ, హైదరాబాద్.

ఇది మాన్యశ్రీ గట్టు నారాయణ గురూజీగారు రచించిన *"The Responsible Leadership (A Journery through GITA)"* అనే గ్రంథానికి నా తెనుగుసేత – "బాధ్యతగల నాయకత్వం (గీతామార్గంలో ఒక ప్రయాణం)". నారాయణగారు తన ఆంగ్ల గ్రంథాన్ని 1991 సం॥లో రచించారు. ఈ గ్రంథం వ్రాయడానికి వీరికి గలిగిన ప్రేరణ ఏమిటి? వీరి అంతర్దృష్టిని గీతాసందేశంలోకి ప్రసరింపజేసిన వారు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామివారు. స్వామివారు రచించిన "గీతామకరంద" గ్రంథ ప్రభావం నారాయణగారి ఆంగ్ల గ్రంథం మీద ప్రసరించింది. అందుకే ఇందులోని భావాలను ఆ స్వామివారికే అంకితం చేయటం జరిగింది. ఈ గ్రంథ రచనకు ప్రోత్సాహ మిచ్చిన ప్రాజ్ఞులు స్వామి జితాత్మానందులవారు.

ప్రాచీన భారతీయ వేదాంత గ్రంథాలు కేవల మోక్షలబ్ధికోసం మాత్రమే కాక, సాంఘిక ప్రయోజనాలను సాధించేందుకు కూడా అమోఘంగా ఉపకరిస్తాయనే విశ్వాసం ఈ గ్రంథం చదివినవారికి తప్పకుండా కలుగుతుంది.

తనవరకు తాను నారాయణ గురూజీ కేవల తత్త్వవేదాంతి కాడు. సుప్రసిద్ధమైన అనేక పారిశ్రామిక సంస్థలకు సంచాలకాధ్యక్ష పదవులు సమర్థంగా నిర్వహించిన ఆదర్శ క్రియాశీలి. సంచాలకాధ్యక్ష పదవు లనేవి నాయకత్వ బాధ్యతలతో కూడినవి. సంస్థల్లో నాయకుని మార్గదర్శకత్వంలో పనిచేసే సహచరులు సత్ఫలితాలు సాధించటానికి నాయకుని సామర్థ్యం ఎంతగానో ఉపకరిస్తుంది.

లౌకిక జీవితంలో గోచరించే ఈ విశేషాలను సమాజికులకు ప్రబోధాత్మకంగా చెప్పాలంటే గీతాసందేశం ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపద్రవ సమయాల్లో గట్టెక్కాలంటే ఉత్తమ సందేశం కావాలి. అటువంటి ఉత్తమ సందేశాన్ని శ్రీ గట్టు నారాయణ గురూజీ ఈ గ్రంథం ద్వారా ప్రబోధించి అనేక సంస్థలను క్లిష్ట సమస్యల నుండి గట్టెక్కించారు.

ఔను; భారతయుద్ధం ప్రారంభం కాబోయేముందు అర్జునుడు భీష్మ ద్రోణాదులైన పూజ్య గురుదేవులతో యుద్ధం చేయటానికి విముఖుడై విషణ్ణచిత్తంతో నిష్క్రియుడై కూర్చుంటే అతణ్ణి కార్యోన్ముఖుణ్ణి చేయటానికి కృష్ణ భగవానుడు చేసిన ప్రబోధమేకదా భగవద్గీత!

అంటే బాధ్యతగల నాయకుడు నిష్క్రియుడైనప్పుడు చేయవలసిన ప్రబోధమే భగవద్గీతాసారం. సారభూతమైన అందలి అర్థాన్ని గ్రహించి పార్థుడు విజయశీలుడై కార్యసాఫల్యం సాధించాడు. అనుచరు లందరికీ ఆదర్శప్రాయుడైనాడు. బాధ్యతగల ఆదర్శనాయకుని లక్షణం ఇది.

దీన్ని ప్రబోధించేందుకు నారాయణ గురూజీ భగవద్గీతలోని 27 శ్లోకాలు గ్రహించి నాయకత్వ బాధ్యతలను ప్రబోధించారు. దాదాపు 700 శ్లోకాలు గలిగి 18 అధ్యాయాలుగా విభక్తమైన గీతలోని సాంఖ్యాది మోక్ష సన్యాస యోగములలో 11 యోగములనుండి 27 శ్లోకములను గ్రహించి నాయకత్వ బాధ్యతను ప్రబోధించటం జరిగింది.

క్రుంగిపోతున్న సమయంలో కార్యస్థులకు ధైర్యోత్సాహాలు కావాలి. వివేకంతో ప్రస్తుత స్థితిని గ్రహించాలి. ఒకరికొకరు ఆధారభూతులై ఇచ్చిపుచ్చుకొనే లక్షణం కలిగి ఉండాలి. ఆదర్శనాయకుడు మార్గదర్శకుడై ఉండాలి. స్వయంకృషి నాయక లక్షణం. సాధుబోధనతో అవివేకుల్ని నాయకుడు వివేకవంతుల్ని చేసి ఉద్ధరించాలి. ఉపద్రవ సమయంలో బాధ్యత స్వీకరించి నాయకుడు సహచరులకు సాయపడాలి. వారి తప్పులు దిద్ది ధర్మసంస్థాపన చేయాలి. జ్ఞానాగ్నితో కార్యనిర్వహణ ప్రజ్వలించాలి. జ్ఞానంవల్ల భాషాజ్ఞానం, అనుభవంవల్ల అర్థజ్ఞానం కలిగేట్లు చూడాలి. విద్య పరమార్థం ఇదే. నాయకుని అంకితభావ లక్షణం అనుచరులకు అలవడుతుంది. నిష్కళంక నాయకుడు నిస్సందేహంగా పురోగమిస్తాడు. జ్ఞానసమన్వితమైన ఏకాగ్రత శ్రేష్ఠతా సంసిద్ధికి మార్గం. బాధ్యతాయుత నాయకుడు సహచరులందరికీ నమ్మదగిన నిక్కపునేస్తం. అతనిలోని సర్వసమానతాగుణం విశిష్టమైంది. అతడు సక్రమ సత్కార్యసాధకుడు. అతని సహచరులు విలువగల సంఘంగా సంఘటిత మౌతారు. నాయకుని పర్యవేక్షణ ఫలమే అది. అతని జాగరూకతవల్ల సంఘ సంక్షేమం సులభసాధ్య మౌతుంది. శ్రద్ధతో చేసే పని భగవత్పూజవంటిదిగా భావించాలి.

సరైన దృష్టి కర్తవ్యాన్ని సుసాధ్యం చేస్తుంది. శ్రద్ధాసక్తులు – ప్రేమ పరస్పర పరివర్ధకాలు. మానవసమైక్యం, స్వేచ్ఛాధికారం, మార్గదర్శకత్వం – అన్నీ సమకూర్చుకోగలిగితే విజయవంతమైన సమాజం సాధ్యమౌతుంది; సిద్ధిస్తుంది. ఈ నీతి సూత్రాల ఆచరణాత్మక పద్ధతే బాధ్యత గల నాయకత్వ లక్షణం.

శ్రీ నారాయణ గురూజీ గీత నుండి గ్రహించిన 27 శ్లోకాలలో 16 శ్లోకాలు కర్మ – జ్ఞాన యోగాలలోనివే. కర్మయోగంలో చెప్పబడిన ఆదర్శ నాయకత్వ లక్షణాలు ఇట్లా ఉన్నాయి.

> "యద్య దాచరతి శ్రేష్ఠః తత్తదే వేతరో జనః
> స యత్ప్రమాణం కురుతే లోక స్తదనువర్తతే."

ఈ శ్లోకానికి నారాయణ గారి ఆంగ్లానువాదం ఆదర్శప్రాయంగా ఉంది.

> *"How behaves the best of men*
> *So behave the rest of men*
> *His example they will show*
> *Saying "He did so, we do so."*

ఇందులో చెప్పబడిన శ్రేష్ఠనాయక లక్షణాలు నారాయణ గురూజీలో కూడా ఉండటం విశేషం. ఆయన నాదర్శంగా గ్రహించి అనేక సంస్థల్లోని సిబ్బంది సభ్యులు కార్యసాధకు లౌతున్నారు.

ఇంతమందికి ప్రయోజనకరంగా ఉంది కనుకనే ఈ ఆంగ్ల గ్రంథం వేల ప్రతులు పఠనీయములై ఇందలి బోధనలు ఆచరణీయము లైనాయి. గుజరాతి, మహారాష్ట్రాది భాషల్లోకి కూడా అనూదితమైంది. తెనుగులోనికి నాకంటె ముందు శ్రీ రామదాసు గారు అనువదించి 'వేదాంతభేరి' మాసపత్రికలో ప్రచురించటం జరిగింది. వీరి అనువాదం వల్ల కూడా నారాయణగారి గ్రంథ లక్ష్యం బాగా సిద్ధించింది. నా అనువాదంలో వ్యాసగీతాశ్లోకాలను తేటగీతులుగా కూర్చాను. 27 శ్లోకాలు – నక్షత్ర సంఖ్యను గుర్తుకు తెస్తాయి. నారాయణగారు సామాజిక ప్రయోజనంకోసం వీటిలోని నాయకత్వ బాధ్యతాది విశేషాలు విపులంగా వివరించారు. "వ్యాసో నారాయణో హరిః" అన్నట్లు వ్యాసులవారే నారయణ

గార్ని ఆదేశించారు. నారాయణ స్వరూపులైన నారాయణగారు నరసింహుడనైన నన్నాదేశించారు. ఇది మరొక నరనారాయణీయాన్ని స్ఫురింపజేయవచ్చు.

'నరనారాయణీయం' నారాయణ గురూజీ ఆగ్లంలో రచించిన "Humanity to Divinity" అనే గ్రంథానికి నా ఆంధ్రానువాదమే.

నిరంతరంగా సాగే నా సాహిత్య కృషికి ఉదారహృదయులైన విజ్ఞులు సాహాయ్యసహకారా లందిస్తూ ఉంటారు. ఇటువంటి విజ్ఞుల పరిచయభాగ్యం కలిగించేవారు నారాయణ గురూజీయే.

ముంబైలోని 'పంజాబ్ కెమికల్స్ అండ్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్' మేనేజింగ్ డైరెక్టరు శ్రీ షలీల్ ష్రాఫ్‌గారు గణనీయులు.

ఇట్లాగే అయోధ్యలోని 'యాశ్ పేపర్స్ లిమిటెడ్' మేనేజింగ్ డైరెక్టరు – శ్రీ వేదకృష్ణ ఝుంఝున్‌వాలాగారు, బరోడాలోని 'ట్రాన్స్‌పెక్ లిమిటెడ్' మేనేజింగ్ డైరెక్టరు – శ్రీ పరేశ్‌భాయి సరయ్యాగారు నేను గుర్తుంచుకోవలసినవారు. శ్రీ షలీల్ ష్రాఫ్‌గారు మొదలైన వీరందరికి నా కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

శ్రీ సీతారామ సేవాసదన్ కార్యకర్తల ఆదరాభిమానాలకు ఈ 'బాధ్యత గల నాయకత్వం' కూడా ఒక నిదర్శనం.

మంథని – శ్రీ సీతారామ సేవాసదన్‌తో నాకేర్పడిన ఆత్మీయానుబంధానికి ఈ ఆంధ్రీకరణం కూడా చెరగని గుర్తు. నా కీ అవకాశం కలిగించిన శ్రీ గట్టు నారాయణ గురూజీకి కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

**వాసిలి వేంకట లక్ష్మీ నరసింహారావు**

*15-7-2005*

## I

# ఉత్సాహపరిచే నాయకత్వం

క్లైబ్యం మా స్మగమః పార్థ
నైతత్త్వ య్యుపపద్యతే
క్షుద్రం హృదయ దౌర్బల్యం
త్య క్త్వోత్తిష్ఠ పరంతప. II. సాంఖ్య యోగము 3

Yield not, Partha, to weakness; this.
It is not fit to be feeble like this.
Weakness of heart is low, unwise
"Terror of enemies"! Get up and rise!

భయపడకు పార్థ! క్షుద్ర దౌర్బల్య మెడద
నెంతమాత్రము చొరనీకు; మింక పరమ
ధైర్యసాహసి వగుచు యుద్ధ మ్మొనర్చ
లెమ్ము లెమ్ము పరంతప! లెమ్ము లెమ్ము!

# ఉత్సాహపరిచే నాయకత్వం

సాధకుడైన కార్యస్థుడు తీవ్ర పరిస్థితివల్ల దుర్బలుడైపోతే బాధ్యతకల నాయకుడు బాధలో ఉన్న కార్యసాధకునకు నిజమైన అతని ఆంతరంగిక శక్తిని గుర్తుచేసి "సంకట స్థితుల్లో దౌర్బల్యాన్ని చూపటం ఆచరణయోగ్యంకాదు" అని సూచిస్తాడు.

బాధ్యతకల నాయకుడు సంఘ సభ్యుల నైతిక బలాన్ని మరింత బలపరిచి "సందర్భానుగుణంగా పైకి లేచి నిలబడాలి" అని ధైర్యం చెప్పి ఆవేశపరుస్తాడు.

అచంచలమైన ఆత్మధైర్యంతో ఆదర్శప్రాయుడైన నాయకుడు సంక్షోభకారణమైన తీవ్ర పరిస్థితిలోనే శక్తిహీనులైపోతున్న వారిని – శక్తి పుంజుకొని విజయపథంలో సాగిపోయేట్లుగా మలచాలి.

***క్రుంగిపోతున్న సమయంలోనే ధైర్యోత్సాహం శక్తినిస్తుంది.***

# II

## ప్రస్తుత నిజస్థితి

“అశోచ్యా నన్వశోచస్త్వం
ప్రజ్ఞావాదాంశ్చ భాషసే
గతాసూ నగతాసూంశ్చ
నానుశోచన్తి పండితాః”    II. సాంఖ్య యోగము 11

You grieve for which none should grieve
On the top of that logic, you give
For those who left and didn’t leave.
See my friend!  Wise never grieve.

దుఃఖపడరాని వారికై దుఃఖపడెద
వీవు; ప్రాజ్ఞుల వలె పల్కె దీవు సతము
చచ్చినట్టివారిం గూర్చి, చావనట్టి
వారి గూర్చి దుఃఖింపరు పండితాళి.

# ప్రస్తుత నిజస్థితి

సంఘ సభ్యుడు విచారంలో ఉన్నప్పుడు జరిగినదాన్ని గురించి, జరుగనిదాన్ని గురించి విషాదాందోళనలు పడుతూ గతంలోకి గాని, భవిష్యత్తులోకి గాని జారుకుంటాడు. అప్పుడు బాధ్యతగల నాయకుడు ఆ సభ్యుణ్ణి ప్రస్తుత నిజస్థితిలోకి తీసుకొనివస్తాడు.

సాధారణంగా ఆ సభ్యుడికి ఆందోళన కలగటానికి కారణం తర్కసహమైన అతని నమ్మకాలే. బాధ్యుడైన నాయకుడు తర్కబద్ధమైన నిరూపణ స్థాయినుండి ఆ సభ్యుణ్ణి అవతలకు దాటించి, ప్రస్తుత క్లిష్ట పరిస్థితి నెదుర్కొనే పరిష్కార మార్గాలకు కావలసిన వివేకం కలిగించి సహాయపడతాడు.

*ఇంతకూ వివేక మంటే ఏమిటి?*
*ఏం జరిగిందో దాన్ని అంగీకరించటం*
*ఏం జరగలేదో దాన్ని గూర్చి ఆందోళనపడకపోవటం.*
*ఇక్కడ వివేక మంటే ఇదే.*

# III

## ఒకరి కొకరు ఊతం

దేవా న్భావయతాऽనేన
తే దేవా భావయన్తు వః
పరస్పరం భావయన్తః
శ్రేయః పర మవాప్స్యథ   II. సాంఖ్య యోగము 11

Let the divine wish you well
Let you wish the divine well
Mutually wish you each other well
Reap then best and you live well.

దేవతలకు హవిస్సులన్ తృప్తి గూర్చు;
దన్న మొసగి వారును మీకు హాయిగూర్తు;
రిటు పరస్పర తృప్తి రహించుకొంచు
పరమ పురుషార్థమును మీరు పడయగలరు.

# ఒకరి కొకరు ఊతం

పరస్పరం అంగీకారం, సాహాయ్యం, సత్సంకల్పం, ప్రయత్నశీలం అనేవి బాధ్యత గల నాయకత్వపు విశిష్ట లక్షణాలు.  ఆంతరంగిక కార్యస్థులైన సంఘీయులతో జాగ్రత్తగా బాధ్యతలను పంచుకోవటమే నిరంతరం సర్వాంగీణమైన క్షేమాన్ని రూఢి పరుస్తుంది.

విజయం సాధించి కృతార్థులైన సంఘీయులు తమ ప్రయత్నాలు సఫలీకృతం చేసి, తమకు ఆశీస్సు లందించినవారికి తమ కృతజ్ఞత తెలియజేయటం ఎంతైనా అవసరం.

విజయ ఫలాలను పంచుకోవటం మాత్రమే కాదు;  వాటికి సంబంధించిన పరువు ప్రతిష్ఠలను కూడా పంచుకోవాలి.  అదే ఏ విజయాన్నైనా దివ్యస్థాయికి పైకెత్తుతుంది.

సంఘం, సంఘ సభ్యులు తమ పురోగతికి సాయపడిన ఆంతరంగికులను కూడా కలుపుకొన్నప్పుడు ఆ పురోగతి అందరి అభ్యుదయ సౌభాగ్యమూ అవుతుంది. పురోగతి, అభ్యుదయం ఇబ్బడిముబ్బడై పుష్కలంగా సమైక్యాన్ని సాధిస్తాయి.

**ఇచ్చి పుచ్చుకో.**

**IV**

# ఆదర్శ నాయకత్వం

యద్య దాచరతి శ్రేష్ఠః
తత్తదేవేతరో జనః
స యత్ప్రమాణం కురుతే
లోక స్తదనువర్తతే –       III. కర్మ యోగము 21

How beheaves the best of men
So behave the rest of men
His example, they will show
Saying “He did so! we do so”.

ఉత్తము డొనర్చు సత్కర్మ ముర్విజనులు
నాచరింతు; రుత్తమున కెయ్యది ప్రమాణ
మదియె లోకులకు ప్రమాణ మగును సుమ్ము;
ఉత్తమ జ్ఞాన మాదర్శ ముర్వి ప్రజకు.

# ఆదర్శ నాయకత్వం

ప్రజలు ఉత్తమ నాయకులను ఆదర్శంగా అనుసరిస్తారు.  నాయకుల ప్రవర్తన, నడవడి, ఆచరణాభ్యాసాలు ప్రజల నడవడిని ప్రభావితం చేస్తాయి.

కనుక నాయకత్వ స్థాయిలో ఉన్నవారికి ఉత్తమ స్థాయిలో నడుచుకోవలసిన బాధ్యత విధిగా ఉంటుంది.

సంఘసభ్యులు సక్రమ మార్గంలో పురోగమించేటట్లు నాయకులు ఆదర్శప్రాయమైన ప్రమాణాలు సృష్టించాలి.

అట్లా ఆవేశం పొంది ఉత్తమోత్తమ మార్గంలో నడిచి, విజయం సాధించి తమ పరిధిలో తామూ బాధ్యత కల నాయకు లౌతారు.

అంతేకాదు; నాయకస్థాయిలో ఉన్నవారు అయోగ్యమైన అపమార్గంలో నడిస్తే ప్రజలు వారిని చూచి వారి అక్రమమైన అలవాట్లను తామూ అనుసరిస్తూ 'నాయకుల మార్గాన్నే మేమూ అనుసరిస్తున్నాం' అని బహిరంగంగా చెపుతారు కనుక నాయకులు తమకు సాధ్యమైనంత సన్మార్గాన్నే అనుసరించాలి.

శ్రేష్ఠత్వం మరింత శ్రేష్ఠత్వాన్ని సంపాదిస్తుంది.

***నాయకత్వమంటే ఆచరణాత్మకమై మార్గదర్శకం కావటమే.***

**V**

# పనిచేసే నాయకుడు

నమే పార్థాఽస్తి కర్తవ్యం
త్రిలోకేషు కించన
నాఽనవాప్త మవాప్తవ్యం
వర్త ఏవచ కర్మణి - III కర్మ యో - 22

Partha! For me in three worlds
There are no pending works
None to attain and none to do
Still the work, I always do.

నాకు కర్తవ్యమేది ముల్లోకములను?
ఏను లోగడ పొందిన దేది లేదు
ముందు పొందవలసినది యెందులేదు
అయిన కర్మనిరతి విడనాడ నెపుడు.

# పనిచేసే నాయకుడు

బాధ్యత గల నాయకుడు ఎడతెగకుండా తన పనిలో నిమగ్నుడై యుంటాడు. బాధ్యతా నిర్వహణ ప్రాముఖ్యం గురించి పనిద్వారానే నాయకుడు పరులకు తెలియజేస్తాడు.

ఇట్లా బాధ్యతగల నాయకుడు తనకు నియుక్తమైన పని పూర్తిచేసిన తరువాత కూడా కార్యనిర్వహణ కొనసాగిస్తూనే ఉంటాడు. ఆ విధంగా అతడు పనిని నిర్వహణస్థాయి నుండి ఉదారంగా ఇతరులకు అందజేసేస్థాయికి లేవనెత్తుతాడు. అది విధిగా జరగాలి. కేవల విధి నిర్వహణ బాధ్యత మాత్రమే కాక దానికి విలువ సమకూర్చే అవకాశం కూడా ఉంది. పనిని మరింత బాగాచేసేందుకు ఇతరులకు సాయపడటం ఔదార్య మనిపించుకొంటుంది. ఇది ఒక దివ్యమైన సేవ. ఆదర్శనాయకుడు ఒకరు చెపితే చేసేవాడు కాదు. తాను చేయగలిగింది తనంత తానే చేసుకొనిపోతాడు.

**స్వయం కృషే నాయక చిహ్నం.**

## VI

# సాధు బోధకుడు

న బుద్ధిభేదం జనయేత్
అజ్ఞానాం కర్మసంగినామ్
జోషయే త్సర్వకర్మాణి
విద్వాన్ యుక్త స్సమాచరన్ - III కర్మ యో - 26

Do not disturb the ignorant one
Who does the work with attachment
Can show him way, intelligent one
By doing well with detachment.

కర్మసంగులైనట్టి అజ్ఞానులకును
కర్మకంటె ఆత్మజ్ఞాన ఘనత గూర్చు
సాధనము వేరె కల దంచు బోధచేసి
వారి బుద్ధి చెరుపరాదు పండితుండు.

# సాధు బోధకుడు

సొంత లాభంతో నిమిత్తం లేకుండానే బుద్ధిశాలి, వివేకశాలి అయిన నాయకుడు పనిచేస్తాడు. అతనికి పనే ఆనందయాత్ర. అతనికి స్వీయలాభాలతో పనిలేదు; చేసిన పనివల్ల తనకు పేరు రావాలనీ ఉండదు. ఆవిధంగా జరిగిన పని సమాజానికి ఉదారమైన సేవ.

అయితే కొంద రున్నారు వారు లాభాలను, పేరు ప్రతిష్ఠలను ఆశించే పనిచేస్తారు. తెలివి గల నాయకుడు వారిని చివాట్లు పెట్టికాని, నీతిబోధ చేసికాని పనికి అంతరాయం కలిగించడు. క్రమంగా మంచితనంతోనే వారిని ధర్మపథానికి తీసుకొని రావటానికి ఆదర్శప్రాయమైన స్వయంకృషి ద్వారానే ప్రయత్నిస్తాడు.

కృషిఫలాన్ని సహవ్రతులతో పంచుకోవటానికి సిద్ధపడినప్పుడే కృషి ఉదారమై నిస్సంగత్వస్థాయి నందుకొంటుంది.

జాగరూకుడైన నాయకుడు ఫలాన్ని నలుగురితో పంచుకొనే తత్వం గలవాడుగా ఉంటాడు. ఔదార్యమూ జాగరూకత అనేవి బుద్ధిశాలులూ వివేకశాలులూ అయిన నాయకుల లక్షణాలు.

***వివేకవంతులు అవివేకుల్ని ప్రయత్నపూర్వకంగా***
***మృదువుగా పైకి లేవనెత్తుతారు.***

VII

# ఉపద్రవంనుండి ఉదయించే నాయకత్వం

యదా యదా హి ధర్మస్య
గ్లాని ర్భవతి భారత!
అభ్యుత్థాన మధర్మస్య
త దాత్మానం సృజా మ్యహమ్ – IV జ్ఞాన యో – 7

Whenever whenever the right is harmed
Whenever whenever the wrong has formed
When wrong is up and right is down
Then, Bharata! I come on my own.

ఎప్పుడెపుడు ధర్మమునకు ముప్పు గలిగి
ఇల అధర్మంబునకు వృద్ధి కలుగుచుండు
అప్పుడే నేను సంకల్పితాత్ముడనయి
అవతరింతును భారతీయా! గ్రహించు.

# ఉపద్రవంనుండి ఉదయించే నాయకత్వం

ఉపద్రవం అంటే మరేం కాదు; ధర్మం పతనమై అధర్మం పైకిలేవటం. ఇట్టి ఉపద్రవవేళ క్రమం అనేది నశించి, అక్రమం అదేపనిగా తల యెత్తుతుంది.

ఉపద్రవసమయంలో బాధ్యతాయుత నాయకుడు తనంత తానే బయటకు వస్తాడు. ఉపద్రవవేళ ఎవరో చెపితే చేయటం కాదు; తనంత తానే సంపూర్ణ బాధ్యత వహించి అధర్మాన్ని తొలగించి ధర్మాన్ని పునః స్థాపన చేస్తాడు. ఇది అతడు స్వయంకల్పితంగానే చేస్తాడు. ఆ విధంగా ఉపద్రవవేళ ఆత్మప్రేరితుడైన నాయకుడు స్వయం స్రష్ట.

ఒకసారి బాధ్యతాయుత నాయకత్వం ఆవిర్భవించిందంటే అనుకూల శక్తులు దానిచుట్టూ మూగి వేగంగా తామూ శక్తిని పుంజుకుంటాయి.

***ఉపద్రవ పేటికకు తాళపుచెవి నాయకుని ఆత్మప్రేరణే.***

***ఉపద్రవంలో నాయకుడు బాధ్యత స్వీకరించటంద్వారానే ఆవిర్భవిస్తాడు.***

## VIII

# ధర్మ సంస్థాపన

పరిత్రాణాయ సాధూనాం
వినాశాయ చ దుష్కృతాం
ధర్మ సంస్థాప నార్థాయ
సంభవామి యుగే యుగే. – IV జ్ఞాన యో – 8

To protect the good and right men
To destroy the evil and wrong men
To establish the right at each stage
I occur at right time, age by age.

సాధుజనుల రక్షించి, అసాధుజనుల
నాశమొనరించి, ధర్మమ్ము నాల్గు పాద
ములను నిలుపంగ యుగ యుగమునను అవత
రించుచున్నాడ నేను – గ్రహించు పార్థ!

# ధర్మ సంస్థాపన

అధర్మాన్ని తొలగించి ధర్మమార్గాన్ని కాపాడటమే బాధ్యతగల నాయకత్వపు కర్తవ్యం. రక్షణతో ఊతమిచ్చే వాతావరణాన్ని వ్యాపింపజేయటమే విధ్యుక్త నాయకత్వ ప్రయోజనం.

కాలక్రమంగా - చెడ్డ అలవాట్లవల్ల స్థితిగతులు క్షీణించటం సువ్యవస్థలుకూడా నిరుపయోగాలై ప్రమాదకరాలు కావటం జరుగుతుంటుంది. అటువంటి సందర్భంలో పరిస్థితులు అట్టుడికినట్లు అయిపోతుంటే - ధీరుడైన అజ్ఞాతనాయకుడు నిలబడి అనుకూలతతో కృతనిశ్చయు డౌతాడు. "ఇప్పుడే, ఇక్కడే, ఈ పరిస్థితిలోనే నేనే నేనొక్కణ్ణే - ఈ చెడ్డ అలవాట్లను తొలగించి మంచి అలవాట్లను వ్యాపింప జేస్తాను" అంటూ చురుకుగా సమయానుకూలంగా, ప్రయోజనకరంగా ముందడుగు వేస్తాడు. అట్లా ప్రభవించిన మార్గదర్శకనాయకుడే దివ్యనాయకుడు. శక్తి స్థావరాన్ని అతడే సృష్టిస్తాడు. సక్రమపద్ధతిలో పనులు యథావిధిగా జరిగేటట్లు చేస్తాడు.

**బాధ్యతాయుత నాయకుడు తప్పులు దిద్ది**
**ఒప్పుల కుప్పల్ని కాపాడుతాడు.**

**IX**

# జ్ఞానాగ్ని

యస్య సర్వే సమారంభాః
కామ సంకల్పవర్జితాః
జ్ఞానాగ్ని దగ్ధ కర్మాణాం
తమాహుః పండితం బుధాః - IV జ్ఞాన యో - 19

One who starts all his works
Completely free from all desires
In fire of knowledge are treated whose works
He is called as learned, by seers.

కామసంకల్పవర్జిత మౌ మనస్సు
నందు ఫలకాంక్ష లేనట్టి యతడె సకల
కర్మములను జ్ఞానాగ్నిలో కాల్చివైచు
వా డని వచించుదురు బుధపండితాళి.

# జ్ఞానాగ్ని

బాధ్యతాయుత నాయకుడు తగిన పనులనే చేపట్టి, అందరి ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణీత కార్యాలను నెరవేర్చుతాడు. తన ప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకొని ఆదిలోనే హంసపాదు పెట్టడు.

తన కంటూ ఏదైనా లాభిస్తే - చేపట్టిన పనులపై వచ్చిన లాభాన్ని నలుగురితో పంచుకొంటాడు. తన పనిద్వారా తాను ప్రయోజనం పొందుతాడు. స్వలాభాలకోసమే పనిచేయడు. ఫలితాల మీది ఆసక్తితో మాత్రమే ఏపనైనా చేపడితే - సాముదాయిక ప్రయోజనాలనుండి - ఆచరణాత్మక వ్యక్తిగత అసంపూర్ణ ప్రయోజనాలవైపుకు లక్ష్యం మళ్ళిపోతుంది.

బాధ్యత గల నాయకుడు సాముదాయిక దివ్యదృష్టియొక్క ఔన్నత్యాన్ని అర్థం చేసుకొంటాడు. కారణం? అతనికి పనులు ఎట్లా పూర్తిగా నెరవేర్చాలో తెలుసు. అంతేకాదు; ప్రత్యేకంగా ఆ పనులను మాత్రమే ఎందుకు పూర్తిచేయాలో కూడా అతనికి తెలుసు.

ఏది చేయాలో అదే ఎందుకు చేయాలో, అది ఎట్లా చేయాలో కూడా అతనికి దివ్యంగా తెలుసు.

అది నిర్వహణ శాస్త్రమనీ ఆ పరిజ్ఞానం సాంకేతికశాస్త్రమనీ అతనికి తెలుసు.

బాధ్యత గల నాయకుడు నిర్వహణ-విజ్ఞాన-సాంకేతిక శాస్త్రాలను ప్రయోజనాత్మకంగా సమైక్యపరిచి చూస్తాడు. కారణం? పనులన్నీ కేంద్రీకృత విజ్ఞానాగ్నిచే పదునుతేరి ఉండటమే. ప్రగాఢమైన ఆలోచనతో విజ్ఞానాత్మక పురోగతితో బాధ్యతాయుత నాయకుడు ఎక్కువ ప్రయోజనం కల మార్గాన్ని కనుగొంటాడు.

**జ్ఞానాగ్నిలో పదునుతేలిన కార్యం సుసంపన్నకార్యం.**

# X

# విద్య

తద్విద్ధి ప్రణిపాతేన
పరిప్రశ్నేన సేవయా
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం
జ్ఞానిన స్తత్త్వదర్శినః - IV జ్ఞాన యో - 34

You may know that from seeing ones
Knowledgeable and experienced ones
By approaching and serving them
And with respect enquiring them.

తత్త్వవిదులైన జ్ఞానుల దర్శనంబు
చేసి, వారల నాశ్రయించి గురుభక్తి
వారికి నమస్కరించి, సంప్రశ్నచేసి
తెలిసికొనుము; వారలు నీకు తెలుపగలరు.

# విద్య

'స్వీయాభివృద్ధి సాధించే మార్గం విద్య' అని బాధ్యత గల నాయకునకు తెలుసు. వ్యక్తి తనంతతాను నేర్చుకొనకపోతే ఎంతటి బోధన అయినా నిరుపయోగమే. విద్యార్థి తాను నేర్చుకోవటానికి సిద్ధపడినప్పుడు తనకు మార్గదర్శకులైన అధ్యాపకులను అన్వేషించాలి. విద్యార్థి ఎప్పుడు సిద్ధంగా ఉంటే గురువు అప్పుడే ప్రత్యక్షమౌతాడు.

జ్ఞానంలో వెలితి ఉన్నా, నైపుణ్యంలో లోపాలున్నా అధ్యయనం అవసరం.

ఈ వెలితి పూడ్చటానికి బోధకాధ్యాపకులు సహాయపడతారు. విద్యార్థి దాపరికం లేకుండా సవినయంగా సగౌరవంగా అధ్యాపకుని దర్శించాలని బాధ్యతగల నాయకుని సలహా.

విద్యార్థి సగౌరవంగా సమీపించినప్పుడు గురువు ఎంతో స్పందనతో తన దగ్గర ఉన్నదంతా శిష్యునకు అందజేస్తాడు.

ఇంతకు నిజమైన గురువు ఎవరు? – జ్ఞానానుభవాలు రెండూకలవాడే నిజమైన గురువని బాధ్యత గల నాయకునకు తెలుసు.

ఆచరణ లేని సిద్ధాంతం అర్థంలేని జాబు వంటిది; లోతులేని ప్రదేశం వంటిది. సిద్ధాంతం లేని ఆచరణ తెలియకుండా చేసే పనివంటిది. సంపూర్ణావగాహనకు సిద్ధాంతాచరణలు రెండూ అవసరమే.

అనుభవజ్ఞానంతో సాగిపోతూ విషయాన్ని లోతుగా అధ్యయనం చేసేవాడే దాన్ని ఇతరులకు చెప్పగలడు. గురువు బోధించేది జ్ఞానం మాత్రమే. ఆయన అనుభవం మీద శిష్యుడు ఆధారపడలేడు.

శిష్యుడు నేర్చుకొన్న జ్ఞానసాహాయ్యంతో ఆచరణానుభవాలు సాధించాలి. అప్పుడే అధ్యయనం పరిపూర్ణమౌతుంది. బాధ్యతగల నాయకుడు తన పరిధిలో జ్ఞానానుభవాలు రెండూ కలవాడైయుంటాడు.

అతనిది – నేర్చుకొని, విషయాన్ని గ్రహించి ఆచరణలో పెట్టటానికి సిద్ధపడే స్వభావం.

**జ్ఞానంవల్ల నీకు అక్షరజ్ఞానము, అనుభవం వల్ల అర్థజ్ఞానము కలుగుతాయి.**

## XI

# అంకితభావం కల అధినాయకుడు

“శ్రద్ధావాన్ లభతే జ్ఞానం
తత్పరః సంయతేంద్రియః
జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతి
మచిరే ణాధిగచ్ఛతి” - IV జ్ఞాన యో - 39

Gets knowledge dedicated one
His own senses who has won
Ultimate peace from knowledge comes
In shorter time promptly it comes.

శ్రద్ధగలవానికే కల్గు జ్ఞానలబ్ధి
ఎడద గురుబోధ నమ్మి జితేంద్రియుడయి
జ్ఞానియగువాడె పరమమౌ శాంతిపొందు
అదియె ఉత్కృష్టమోక్ష మటంద్రు బుధులు.

# అంకితభావం కల అధినాయకుడు

బాధ్యతాయుత నాయకుడు అంకితభావం కల అధినాయకుడు. అంకితభావంతో చేసే అతని ప్రయత్నాలవల్ల పరిస్థితులను స్పష్టంగా ముందే అర్థంచేసుకొని అతడు అవసరచర్యలు కొనసాగిస్తాడు.

సరైన చర్యలు సాగాలంటే స్పష్టత అత్యవసరం. స్పష్టత లేకపోతే అంతా గందరగోళమే. చికాకుతో మొదలయ్యే పనులు అశక్తతకు, అసమర్థతకు దారితీస్తాయి.

స్పష్టతతో మొదలయ్యే పనులు శక్తిమంతములై సామర్థ్యాన్ని సాధిస్తాయి. చికాకు మనశ్శాంతిని చెదరగొడుతుంది. స్పష్టతవల్ల మనశ్శాంతి లభిస్తుంది.

స్పష్టత, మనశ్శాంతి అనే ఈ రెండు పరస్పర సహాయసహకారులు. ఈ రెండు బాధ్యతాయుత నాయకుని అంకితభావం, ఆత్మసంయమంయొక్క ఫలితాలు.

బాధ్యతాయుత నాయకుడు ఇంద్రియవశుడుకాడు. ఇంద్రియాలే అతనికి వశమై ఉంటాయి. కారణం అతడు ఆలోచనాత్మకంగా విషయాలను వింగడించి చూడటమే. లోకజ్ఞానంద్వారా అలౌకికజ్ఞానంద్వారా సంపూర్ణావగాహన సాధ్యం.

అతడు సహజజ్ఞానంతో తర్కసహంగా ఆలోచించి, తర్కస్థాయిదాటి చూడగలుగుతాడు. అదేవిధంగా అతడు శ్రద్ధా, జ్ఞాన, వివేక అవగాహన స్పష్టతల ద్వారా నిశ్చయంగా ప్రశాంతమైన అభ్యుదయాన్ని సాధించగలుగుతాడు.

**అంకితభావం కల నాయకునకు అంకితభావం కల అనుయాయులు లభిస్తారు.**

XII

# నిస్సందేహ నిర్ణయం

తస్మా దజ్ఞాన సంభూతం
హృత్ జ్ఞానాసి నాత్మనః
ఛిత్త్వైనం సంశయం యోగ
మాతిష్ఠోత్తిష్ఠ భారత. - IV జ్ఞాన యో - 42

Therefore destroy doubts in your heart
With knowledge sword in one spurt
Established in yoga take a stand
Bharata! Get up and firmly stand.

భారతీయ! అజ్ఞానమువలన నీదు
మనసునం గల్గు సంశయంబు నిక జ్ఞాన
ఖడ్గమున త్రుంచి, కర్మయోగమ్ము నాచ
రింపుము, రణమ్మొనర్ప లే లెమ్ము పార్థ!

# నిస్సందేహ నిర్ణయం

సందేహాలలో కొట్టుమిట్టాడుతున్న సాధకునకు బాధ్యతకల నాయకుడు స్పష్టమైన దారిచూపి అతణ్ణి శక్తిమంతుణ్ణిచేస్తాడు. స్పష్టత తెలిపే దారి సందేహాలను పటాపంచలు చేస్తుంది.

పని జరపకుండా వాయిదా వేయటానికి కారణం సందేహమే. సందిగ్ధ మనస్సు పక్షవాతంతో బాధపడుతున్నట్లే. సందేహాలు వివాదాలను సృష్టిస్తాయి. కార్యస్థుడు 'చేయాలా? అక్కర్లేదా?' అనే సందేహంలో ఊగిసలాడు తుంటాడు. సందేహ మనేది కాలాన్నీ శక్తినీ విపరీతంగా వృథాచేస్తుంది.

సందేహాలను వాడిగల కత్తితో పునాదిలోనే ఖండించాలి. అట్లా ఖండించగలిగేశక్తి జ్ఞానావగాహన మనే ఖడ్గానికే ఉంటుంది.

సందిగ్ధచిత్తుడై యున్న సాధకునకు అజ్ఞాన సందేహాలను తొలగించగల పరిశీలనా పరిశోధనలను తెలిపేందుకు బాధ్యత గల నాయకుడే మార్గదర్శకు డౌతాడు.

సమాచార విజ్ఞాన భావావగాహనల ద్వారా సాధించుకొన్న స్పష్టతా వేదికపై స్థిరంగా నిలబడే ధైర్యాన్ని సాధకునకు బాధ్యతగల నాయకుడే సమకూర్చుతాడు. సందేహాలు మటుమాయమైతే సంఘసభ్యులు - మబ్బులు తొలగిన మధ్యాహ్న సూర్యునివలె జ్ఞానరోచులతో ప్రకాశిస్తారు.

***సందేహంలేని భాగస్వామి కళంకంలేని కార్యస్థుడే.***

## XIII

# సంపూర్ణమైన ఏకాగ్రత

తద్బుద్ధయ స్తదాత్మాన
స్త న్నిష్ఠా స్తత్పరాయణాః
గచ్ఛ న్త్యపునావృత్తిం
జ్ఞాన నిర్ధూత కల్మషాః - V కర్మసన్న్యాస యో - 17

Thinking that self in that
Aligned to that and aiming that
They attain the non-return path
Who clean defects in knowledge path.

జ్ఞాన నిర్ధూత కల్మషు లైనవారు
ఆత్మనిష్ఠా పరాయణు లైనవారు
అభినివేశ ప్రయోజనైకాత్ము లగుచు
పూనెదరు పునరావృత్తి లేని ఆత్మ.

# సంపూర్ణమైన ఏకాగ్రత

బాధ్యత గల నాయకుడు మనస్సును పూర్తిగా ఏకాగ్ర మొనర్చి అంకితమైన భావాన్ని తెలుసుకొంటాడు. సహచరులతో కలసి దాపరికం లేకుండా నిష్కళంకమార్గ రహస్యం కనుగొంటాడు. సహచరులలోని సాధకుడు సాలోచనగా తన సర్వస్వాన్ని నాయక సంస్థతో ఏకీకృతంచేసే సౌజన్యం చూపినప్పుడు - అతన్ని అవశ్యం అభినందించాలి.

సంపూర్ణమైన ఏకాగ్రత, పరిపూర్ణమైన ఆత్మార్పణ అంటే అదే. అతడు లక్షించిన లక్ష్యాన్ని - అనవసరంగా పదేపదే చుట్టూ తిరిగే ప్రయత్నం చెయ్యకుండా - నేరుగా చేరుకొంటాడు. పరిపూర్ణాత్మ సమర్పణ అనేది అనవసరపు బహుళ ప్రయత్నాలు చేయటాన్ని - పనిని ఆపటం, మళ్లీ చేయటం మొదలైనవాటిని లేకుండా చేస్తుంది. అప్పుడు సమర్థవంతంగా లక్ష్యం సిద్ధిస్తుంది.

సంపూర్ణమైన ఏకాగ్రత విజ్ఞానంతో వృద్ధిపొందితే శ్రేష్ఠతా పరిపూర్ణతలు సకాలంలో సమర్థవంతంగా సిద్ధిస్తాయి.

కృతార్థతా పారమ్యానికి అంకితభావంతో కూడిన జ్ఞాన సమన్వితచర్య రాజమార్గం.

**జ్ఞాన సమన్వితమైన ఏకాగ్రత**
**శ్రేష్ఠతా సంసిద్ధికి సరైన దారి.**

## XIV

# ఉత్తమ స్నేహితుడు

ఉద్ధరే దాత్మనాత్మానం
నాత్మాన మవసాదయేత్
ఆత్మైవ హ్యాత్మానో బంధు
రాత్మైవ రిపు రాత్మనః - VI ఆత్మసంయమ యో - 5

Let one lift self by self
Let down not self by self
Self is best friend of self
Self is worst enemy of self.

ఆత్మవశమైన - బంధువ ట్లాదరించు
కానిచో శత్రువై నిన్ను కలతవెట్టు
కనుక సంసార మగ్నుడౌ మనుజు డాత్మ
నుద్ధరించుకోవలె పడకుండ నెపుడు.

# ఉత్తమ స్నేహితుడు

తనకు ఉత్తమ స్నేహితుడు, మార్గదర్శకుడు, తనను బలపరిచేవాడు ఎవరోకారు – తన ఆత్మయే. ఈ విషయం బాధ్యతగల నాయకునకు బాగా తెలుసు. కృతార్థతకు మార్గం ఆత్మవిశ్వాసం ద్వారా ఆత్మాశ్రయత్వమే. స్వయంకృషి ద్వారానే ఎవనికి వాడు వృద్ధిచెందాలి. అప్పుడు ఇతరులు అతనికి సాయపడుతూ అతని ప్రయత్నానికి బలం సమకూర్చుతారు.

నిజానికి జనం తమను తాము కించపరుచుకొంటుంటారు. కారణం? తమ అభివృద్ధికి తాము సరిగా ప్రయత్నించుకొనకపోవటమే.

కనుక బాధ్యత గల నాయకుడు ఎడతెగకుండా తనను తాను వృద్ధిచేసుకొని వికాసం పొందటమే కాకుండా తన సహచరులను కూడా వారివారి అభివృద్ధికోసం ఉత్సాహపరుస్తూ ఉంటాడు.

నిజానికి ఒకడు తనను తాను అదుపుచేసుకోవటం ద్వారానే తనకు తాను ఉత్తమ స్నేహితుడు కావటమో బద్ధశత్రువు కావటమో జరుగుతుంది.

బుద్ధి అనేది సృజనాత్మకమైందే. కాని నిలుకడ అనేది నేస్తం వంటిది.

సంయమం గల స్థిరమైన బుద్ధియే ఉత్తమ స్నేహితుడు. సంయమంలేని అస్థిరబుద్ధి బద్ధశత్రువు వంటిది. బాధ్యత కల నాయకుడు తన బుద్ధిబలంతో మనస్సును పూర్తిగా అదుపులో ఉంచుకొనగలుగుతాడు.

ఆవిధంగా అతని సృజనాత్మకత బలీయమైంది. అతని అభినవ కల్పనలు ఆచరణయోగ్యములు. అనుభూతులు, ఆవేశాలు సమన్వయం పొంది జనులు ప్రశాంత మనస్సుతో పనిచేయటానికి కావలసిన వాతావరణాన్ని బాధ్యతగల నాయకుడు సృష్టిస్తాడు.

సభ్యు లందరిపట్ల అతనికి గల జాగరూకతద్వారా, ఆప్యాయతద్వారానే అతడు అటువంటి సమన్వయ సంలీనత సాధిస్తాడు.

నిజానికి బాధ్యతాయుత నాయకుడు నమ్మదగిన నేస్తం.

***మనస్సును గూర్చి ఆలోచించు; నీకు నీవే నిజమైన నేస్తం కావాలి.***

**XV**

# తాదాత్మ్యం చెందిన నాయకత్వం

సర్వభూతస్థ మాత్మానం
సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగముక్తాత్మా
సర్వత్ర సమదర్శనః - VI ఆత్మసంయమ యో - 29

All living beings in his self
In all living beings his very self
Sees yogi with harmonius self
Sameness everywhere for that self.

యౌగికాత్ముడు సమదర్శనాత్ము డగుచు
అఖిలమును గాంచు; సర్వభూతాత్ము డగుచు
తాను తన యందె అఖిల భూతముల గాంచు
యోగయుక్తాత్ము లక్షణం బుందు నిట్లె.

# తాదాత్మ్యం చెందిన నాయకత్వం

బాధ్యత గల నాయకుడు సర్వోత్కృష్టమైన సమానత్వం అలవాటు చేసుకొంటాడు. తనవారి నందరినీ తనను చూచుకొన్నట్లే చూచుకొంటాడు. సహచరులందరికీ – తనకు కలిగే సౌకర్యాలు, ఆదరణ కలిగేటట్లు హామీ ఇస్తాడు.

బాధ్యతాయుత నాయకునిలో సమానత్వగుణం సంపూర్ణ వికాసం పొందుతుంది. దీనికి కారణం? తనవారినందరినీ తాను తనలోనే చూచుకోవటం; తనవారందరిలో తననుకూడా తాను చూచుకోవటం.

సానుభూతి ప్రకంపన మంటే ఇదే. నాయకుడు సహచరుల కష్టాలు, విజయాలు అన్నీ స్వీయానుభవాలుగానే భాగస్వామ్యం పొందుతాడు. ఆవిధంగా అతడు వారి విషయంలో నిజమైన భాగస్వామి అవుతాడు. ఆవిధంగా బాధ్యతాయుత నాయకుడు తన ఆత్మలో తాను సంలీనుడు కావటమే కాక, సహచరు లందరు సంలీనభావం పొందే విధంగా రూఢిపరుస్తాడు.

*సమానత్వ మనేది గొప్పగుణం.*

# XVI

## పున ర్విశ్వాసం కలిగించే నాయకత్వం

పార్థ! నై వేహ నాఽ ముత్ర
వినాశ స్తస్య విద్యతే
న హి కల్యాణ కృత్కశ్చిత్
దుర్గతిం తాత! గచ్ఛతి. - VI ఆత్మసంయమ యో - 40

Neither in this, and in what not
Harm for him is there not
The doer of good, now you see
My dear Arjuna! Fails not he.

పరమయోగియు నియతి కోల్పడిన చెడునె?
చెడదు; ఇహపరములయందు చెఱుపులేదు;
ఎల్లమే లొనగూర్చు యోగీశ్వరుండు
దుర్గతిని చెంద డెపుడు పార్థుడ! గ్రహించు.

# పున ర్విశ్వాసం కలిగించే నాయకత్వం

మార్గమధ్యంలో విఫలుడ నౌతానేమో అనే సందేహంలో మునిగిపోయిన తన సిబ్బంది సభ్యునకు బాధ్యతగల నాయకుడు సాఫల్యంగూర్చి పునర్నిర్ధారణ చేస్తాడు.

వైఫల్యభావన నిరాధారమైన భయాన్ని వ్యాపింపజేస్తుంది. అటువంటి స్థితిలో బాధ్యతగల నాయకుడు సిబ్బంది సభ్యులకు తిరిగి ఆత్మధైర్యం కలిగే విధంగా ఒక సంగతి చెపుతాడు. అదేమంటే "లక్ష్యాలను అనుసరించే పద్ధతులు సక్రమంగా ఉంటే – చేయటానికి పూనుకొన్న పనులు సిబ్బందికీ సంఘానికీ ప్రయోజనకరమైనవే అయితే – వైఫల్యంలో కూడా ఏవిధమైన ప్రమాదానికీ అవకాశం లేదు" అనే సంగతి. 'సంఘం సఫల మౌతుందా? విఫల మౌతుందా?' అనేది అంతముఖ్యం కాదు. సంఘ సంకల్పాలు, ఆచరణమార్గాలు, లక్ష్యాలు అందరి క్షేమంకోసం ఉద్దేశించబడినవనే అంశం అతిముఖ్యమైంది.

అప్పుడుకూడా విఫలమైన సందర్భంలో సంబంధితజనం సావధానంగా సిబ్బంది ప్రయత్నాలు స్వీకరిస్తారు. కారణం? అవి ప్రారంభించదగిన సత్ప్రయోజనం కలవి కావటమే.

పైగా కృతార్థత అనేది ఒక్క దెబ్బతో సిద్ధించేదికాదు. ప్రతి వైఫల్యం తరువాత ఎడతెగకుండా సాధించే అభివృద్ధి ఫలితంగా సిద్ధించేదే కృతార్థత. కృతనిశ్చయమైన సిబ్బంది ఎక్కడ లోపాలున్నాయో గ్రహించి, నిజాయితీతో కూడిన సాధన పద్ధతుల ద్వారా ఉదాత్త లక్ష్యాలు సాధించేందుకు వెనుకటికంటే బాగా పనిచేస్తుంది. విఫలతావమానాల భయం తొలగిపోతే ఫలితాలతో నిమిత్తం లేకుండా సిబ్బంది విధులు నిర్వహించటానికి సమాయత్త మౌతుంది.

బాధ్యతగల నాయకునకు కార్యపద్ధతి ఫలితాలకంటే ఎంతో ముఖ్యమైంది. దానికి కారణం అతనికి తెలుసు. సత్కార్య పద్ధతి పరమసుందరమైన ఫలితాలతో దీర్ఘకాలంలో విజయం సాధించితీరుతుంది.

*అక్రమ కార్యసాధనలో సాఫల్యం పొందటంకంటే –*
*సక్రమమైన సత్కార్య సాధనలో వైఫల్యం పొందటమైనా మంచిదే.*

XVII

# విలువలను సమకూర్చే నాయకత్వం

మత్తః పరతరం నాన్యత్
కించి దస్తి ధనంజయ!
మయి సర్వ మిదం ప్రోతం
సూత్రే మణిగణా ఇవ. – VII విజ్ఞాన యో – 7

There is nothing greater than me
There is nothing higher than me
All these worlds are strung on me
Like diamonds on strings, now you see.

చేత నాచేతనం బైన సృష్టికెల్ల
నేనె కారణ; మింకొక దేది లేదు;
సూత్ర బద్ధ మణిగణము చొప్పున గల
దెల్ల సృష్టియు నాయందె యిమిడి పార్థ!

# విలువలను సమకూర్చే నాయకత్వం

తప్పు ఒప్పుకొని బాధ్యతను స్వీకరించే వ్యక్తి తనకంటే ఎవరూ పైన లేరని తెలుసుకొని బాధ్యతకల నాయకుడు అంగీకరిస్తాడు. విధిగా పరిష్కారాలు కనుగొని, నిర్ణయాలు తీసుకొని, పనులు ప్రారంభించే విషయంలో తనదే ఉన్నతస్థాన మనటంలో తనకు ఏవిధమైన అభిప్రాయభేదమూ లేదు. ఈ విషయంలో తాను ఇతరులను పేర్కొనడు. బాధ్యత తనదే అని తననే పేర్కొంటాడు. ఈ నిర్ణయం వల్ల జనం అతనిమీద ఆధారపడతారు. ఇబ్బందిని ఎదుర్కొనటానికి సిద్ధపడతారు. చివరిదశలో నాయకుని సాహాయ్య సహకారా లుంటాయని చొరవ తీసుకొని పని ప్రారంభిస్తారు.

పైగా బాధ్యతగల నాయకుడు అదృశ్య సంధానశక్తిగా మారి సభ్యులను వ్యక్తిగతంగా కలసి ఎంతో విలువగల ఉన్నత సంఘంగా వారిని సమీకరించగలడు.

ఎందువల్లనంటే ఇట్లా సమీకరించగల శక్తివల్ల సంపూర్ణసంఘబలం వ్యక్తుల మొత్తం సంఖ్యాబలంకంటె అధికంగా రూపొందుతుంది.

బాధ్యతగల నాయకత్వసమక్షంలో వ్యక్తుల ప్రయత్నాలను సమష్టి కృషిగా పెనవేసేది సమష్టి బాధ్యతా జ్ఞానమే.

ఉజ్జ్వలమైన వ్యక్తిత్వం గల సభ్యులు సర్వసమాన బాధ్యతలకు కట్టుబడి విశిష్టమైన విలువగల కృషి సాగించి, సమష్టి శక్తిగా ప్రకాశిస్తారు.

*నాయకత్వమంటే -*

*జట్టుగా కూడిన సహచరులను విలువగల సంఘంగా రూపొందించటమే.*

# XVIII

# ఉన్నత దృష్టి

మయాధ్యక్షేణ ప్రకృతి
సూయతే సచరాచరమ్
హేతు నాఽనేన కౌంతేయ!
జగద్ధి పరివర్తతే. – IX రాజవిద్యారాజగుహ్య యో – 10

Nature, under supervision of 'me'
Produces moving, non-moving see!
Because of the fact, this very one
World revolves then, Kunti's son!

సాక్షి నేనుగ ఈ చరాచర జగత్తు
ప్రకృతి నుండి జనించె; ప్రపంచమెల్ల
నాదు సాక్షిత్వమే కారణముగ నిత్య
చేతన మగును కౌంతేయ! చిత్ర మిదియె.

# ఉన్నత దృష్టి

బాధ్యత గల నాయకుడు ఊరకే అక్కడ ఉంటే చాల పనులు వాటంతట అవి జరిగిపోతుంటాయి. ఫలితాలు వస్తూ ఉంటాయి.

నాయకుడు అంతాచూస్తూ పర్యవేక్షణ చేస్తుంటే సహచరు లందరిలో చురుకుదనం జాగరూకత, చైతన్యం వ్యాపిస్తాయి. ఆ జనం మెలకువతో పనులను అమోఘంగా చేస్తారు.

బాధ్యతాయుత నాయకుడు చేస్తాడు; పరిశీలనాత్మకంగా చూస్తాడు. లోపలికి చొచ్చుకుపోయి శాస్త్రీయంగా చూస్తాడు. జరిగేవి, జరగటానికి వీలున్నవి దృష్టికి అందేవి వివిధ పరిస్థితులను చూస్తాడు. ఏవి సంభవించాయి? ఏవి సంభవించటానికి వీలున్నది? అన్నీ నిశితదృష్టితో సమీకరించి చూస్తాడు. అన్నిటిలోకి ఉత్తమోత్తమమైంది ఏదో దానిని దర్శిస్తాడు. బాధ్యతకల నాయకుని ఉన్నత దృష్టి అంటే అది.

నాయకుడు సమగ్రలాభదృష్టిని సభ్యులతో పంచుకొని చూచినప్పుడు సభ్యులు కూడా ఆత్మావేశం పొందటం, పనులు వాటంతట అవి జరగటం సాధ్యం. పనులు రెండు విధాలుగా జరుగుతాయి. కొన్ని పరిణామాత్మకమైన మార్పులుగా కొన్ని స్థిరమైన నిలుకడగల మార్పులుగా జరుగుతాయి.

బాధ్యత గల నాయకునకు పరిణామాత్మకమైన మార్పుల సంగతి తెలుసు. సహచరులను ఈ మార్పులకు అనుగుణంగా ప్రయోజనాలు పొందేటట్లు సందర్భానుసారం సిద్ధపరుస్తాడు.

నిలుకడగల స్థిరమైన మార్పుల విషయంలో నాయకుడు – నూతన పరిస్థితుల్లో సహచరులు సర్దుబాటు చేసుకొని సావకాశంగా విజయం సాధించేటట్లు వారికి దృఢవిశ్వాసం కలిగిస్తాడు.

బాధ్యతాయుత నాయకుని ఉనికి – సంపూర్ణావగాహన ఉనికి, సమగ్ర పరిగణనల ఉనికి అని చెప్పవచ్చు.

***పర్యవేక్షణ అంటే ఉన్నత దృష్టితో చూడగలగటమే.***

# XIX

# పాత్ర నిర్వహణ

గతి ర్భర్తా ప్రభు స్సాక్షీ
నివాస శ్శరణం సుహృత్
ప్రభవః ప్రళయ స్థానం
నిధానం బీజ మవ్యయమ్. –IX రాజవిద్యా రాజగుహ్య యో–18

Goal, supporter, lord, witness; me
Shelter, refuge, well wisher; me
Origin and also end is me
Treasure, imperishable seed is me.

జగతి కాశ్రయదాత, పోషకుడు, ప్రభువు,
సాక్షి, వాసము, శరణము, సౌహృదంబు,
ప్రభవము, ప్రళయమును, నాశరహితమైన
బీజమును నేనె తెలిసికో విజయశీల!

# పాత్ర నిర్వహణ

బాధ్యత గల నాయకుడు బహుముఖాల పనిచేస్తాడు. సందర్భానుసారంగా అనేక పాత్రలు నిర్వహిస్తాడు.

కొన్నిసార్లు అతడు మార్గదర్శకు డౌతాడు. కొన్నిసార్లు అతడే చరమావధి అవుతుంటాడు. అక్కడ అన్ని పనులు సమాప్తి దశకు వస్తాయి.

కొన్నిసార్లు తాను అప్రధానపాత్ర వహిస్తాడు. కొన్నిసార్లు కేవల పరిశీలకుడుగా సాక్షిభూతుడుగా ఉంటాడు.

కొన్నిసార్లు అతడు ఆశ్రయభూతుడు; పరిష్కారాంశం; బాగుకోరేవాడు, పరమస్నేహితుడు.

ముఖ్య ప్రణాళికా కార్యక్రమాలలో ప్రారంభదశయందు, ముగింపుదశయందు ఉంటాడు.

బాధ్యత గల ఈ నాయకుడు పరిష్కారాల నిక్షేపగృహం. సహచరు లాధారపడదగిన సమయస్ఫూర్తిమంతుడు.

అతడు సంఘవృక్షానికి బీజప్రాయుడు. ఆ వృక్షానికి సత్సంబంధాలు అనే ఆకులు, భావాలనే పుష్పాలు, సత్కార్యాలనే ఫలాలు ఉంటాయి. ఆ ఫలాలలో భావి నాయకత్వానికి కావలసిన బీజా లుంటాయి. బాధ్యత గల నాయకుడు సముచిత మార్గాలలో సముచిత పాత్రలు పోషిస్తుంటాడు.

*ఉద్యోగ మనేది నియోగింపబడేది.*
*పాత్ర అనేది అవసరానుసారంగా పోషించేది.*

## XX

# సంక్షేమం

అనన్యా శ్చింతయంతో మాం
యే జనాః పర్యుపాసతే
తేషాం ని త్యాభియుక్తానాం
యోగక్షేమం వహా మ్యహమ్.     -IX రాజవిద్యా రాజగుహ్య యో-22

Who worship in none-other way me
Who are eternally devoted to me
Who are well aligned to me
Their welfare, takes care, me.

అన్యచింతనలేక ధ్యానాత్మ నిరతి
నెవరు నన్నుపాసింతురో ఎప్పు, డట్టి
వారు నిత్యబంధులు నాకు, వారి కొసగు
వాడ సతత యోగక్షేమ భాగ్యములను.

# సంక్షేమం

బాధ్యతాయుత నాయకుడు అంకితభావంతో, ఏకమనస్సుతో అన్ని లక్ష్యాలకు అనుబంధమైన ఆలోచనలుగల సంఘసభ్యులను గుర్తిస్తాడు.

వారిని గుర్తించటం మాత్రమేకాదు; వారికి ఋణపడి ఉంటాడు. కనుకనే వారి క్షేమారోగ్య సంపదలు, అభ్యుదయ వికాసాలు అభివృద్ధి సౌభాగ్యాల పట్ల సంపూర్ణ బాధ్యత స్వీకరిస్తాడు.

అంకితభావంతో నిండినవారి విషయంలో అన్ని విధాల విలువలను సమకూర్చటానికి హామీ ఇస్తాడు.

భౌతిక మానసిక విజ్ఞాన స్థాయిల్లో సంతృప్త వాతావరణానికై వారికి దృఢ విశ్వాసం కలిగించి, సువిశాలమైన ఆధ్యాత్మిక జీవులుగా వారు రూపొందేందుకు నాయకుడు సాయపడతాడు.

ఈ పరస్పర సాహాయ్య మనేది, ప్రయోజనాత్మకమైన ఆంతరంగి కాధారం అనేది బాధ్యతాయుత నాయకునకు బాధ్యతాయుత సంఘానికి విధిగా ఉండవలసిన లక్షణాలు.

*సమానంగా పంచుకోవటం, జాగరూకత వహించటం*
*ప్రజాక్షేమం కోసమే.*

**XXI**

# ప్రయత్న పూర్వక సమర్పణం

పత్రం పుష్పం ఫలం తోయం
యో మే భక్త్యా ప్రయచ్ఛతి
త దహం భక్త్యుపహృతం
అశ్నామి ప్రయతాత్మనః –IX రాజవిద్యా రాజగుహ్య యో–26

A leaf, flower, fruit or water, may be
With devotion whoever offer to me
That devotee's effortful offering to me
I accept with love, now you see.

పత్ర పుష్ప ఫల జలా లెవండు నాకు
భక్తితో నిచ్చుచున్నాడొ పరమశుద్ధ
చిత్తుడగునట్టి భక్తు డిచ్చినది నేను
ప్రీతితో స్వీకరింతును ప్రియకిరీటి.

# ప్రయత్న పూర్వక సమర్పణం

బాధ్యత గల నాయకుడు పనిలో పాల్గొన్న సహచరులవల్ల ఫలితా లెన్ని వచ్చాయనేది పట్టించుకోడు. పాల్గొన్నవారు పనిని ఎంత శ్రద్ధాసక్తులతో చేశారనేదే అతనికి ముఖ్యం.

పని విజయవంతంగా పూర్తికావాలనే శ్రద్ధాసక్తులు, నైపుణ్యం విధిగా ఉండాలి. శ్రద్ధ లేకుండా నైపుణ్యం మాత్రమే కనిపిస్తే అది ఒకడు తన శక్తిని డబ్బుకోసం వినియోగించినట్లే. నైపుణ్యంలేని శ్రద్ధకూడా విస్తృతిలేని సంకల్పం వంటిదే.

శ్రద్ధా నైపుణ్యాలులేని పని హీనమైంది. శ్రద్ధా నైపుణ్యాలు గల పని శ్రేష్ఠము, ఆదర్శప్రాయము అయిన పని. అటువంటి పని నైవేద్యసమర్పణ వంటిది. కనుక ఒకడు ఏ పనైనా చేయనీ – ఆ పని చిన్నదికానీ పెద్దదికానీ, అది దుకాణపు ప్రదేశంకానీ, నిర్వహణ ప్రణాళికకానీ, పరిశోధనకానీ, యోజనకానీ, తయారైన వస్తువుల పంపిణీకానీ, నిధులు కేటాయించటంకానీ, అది అతడు ఏకైక సంపూర్ణ శ్రద్ధతో చేసినట్లైతే బాధ్యతాయుత నాయకుడు ఆ పని ఫలితాలను పరిపూర్ణ ప్రేమాభిమానాలతో అంగీకరిస్తాడు.

సర్వదా పనిచేసిన వ్యక్తి అంకితభావంతో ఉంటే అది ఏ పనైనాకానీ నాయకుడు దానిని ప్రేమతో, విశ్వాసంతో, పరిపూర్ణ తృప్తితో అంగీకరించటానికి సిద్ధపడి ఉంటాడు.

*బాధ్యతాయుత నాయకునకు ఉద్దేశాలు ముఖ్యం; పర్యవసాన ఫలితాలుకావు.*
*భక్తితో చేసిన పని భగవత్పూజవంటిదే.*

**XXII**

# దర్శనం

పశ్య మే పార్థ! రూపాణి
శత శోఽథ సహస్రశః
నానా విధాని దివ్యాని
నానా వర్ణాకృతీని చ. – XI విశ్వరూపసందర్శన యో–5

Partha, see forms of me
Hundreds and thousands see
Different different ones
Multishaped, colored ones.

చక్కగా చూడు మో పార్థ! శతసహస్ర
విధములై కానబడు నాదు వివిధ వర్ణ
పూర్ణ దివ్యరూపంబు చూపుదును నేను
విశ్వరూప సందర్శన విధము కనుము.

# దర్శనం

బాధ్యత గల నాయకుడు సంఘ సభ్యులను ఒకటికి వేయిసార్లు చూస్తూ వారిని ఆవేశపూరితులను చేస్తాడు. ఆ చూడటం తానొక్కడే చూడటం కాదు; సహచర సంఘసభ్యులు కూడా తనవలె చూడగలిగే సామర్థ్యం పొందేటట్లు వారికి సాయపడతాడు. దృష్టి కర్తవ్యధర్మాన్ని ప్రభవింపజేస్తుంది. ఈ దృష్టిని – అంటే దర్శనాన్ని ప్రత్యక్షానుభవంలోకి తీసుకురాగల కర్తవ్యాన్ని నెరవేర్చే చర్య – సంఘం కొనసాగించాలి. దర్శన మనేది సుసాధ్యమైన సహస్ర సమష్టి దృశ్యాల కలయిక తప్ప మరేం కాదు.

దర్శన మనేది బాహ్యేంద్రియాలకు అందనిదూరంలో ఉంటుంది. దాన్ని సాధించేందుకు ఇంద్రియాతీతమైన శక్తి కావాలి.

బాధ్యత కల నాయకుడు చర్చలు, ఆంతరంగిక చర్యలు – ఒకటి కాకపోతే ఇంకొకటి వృద్ధిచేయటం తర్కబద్ధంగా మాత్రమే నిర్ణయాలు తీసుకోవటం – వీటితో మాత్రమే ఆగడు. సంఘ సభ్యుల్ని సృజనాత్మకంగా, విభిన్నంగా తర్కభిన్నంగా ఆలోచింపజేసి భిన్నమైన కలయికలు, రూపాలు, ఆకృతులు చూచే విధంగా నిరంతరం ప్రోత్సహిస్తాడు.

ఆ విధంగా బాధ్యతాయుత నాయకుని సన్నిధివల్ల వాతావరణం సాహసోపేతంగా, నవ్యసృజనాత్మకంగా రూపొందుతుంది.

నాయకుడు సహచరులు – సముచిత కార్యాలద్వారా ప్రయోజనాత్మక ఫలితాలను రూఢిపరిచేందుకు – దర్శన కర్తవ్యాలు కలసిపోయినట్లు – తామూ కలసిపోతారు.

**దర్శనం అసాధ్యాన్ని దర్శిస్తుంది.**
**కర్తవ్యం దాన్ని సుసాధ్యం చేస్తుంది.**

XXIII

# శ్రద్ధ - ప్రేమ

యే తు ధర్మ్యామృత మిదం
యథోక్తం పర్యుపాసతే
శ్రద్ధధానా మత్పరమా
భక్తా స్తేఽతీవ మే ప్రియాః - XII భక్తి యో-5

Right way this, immmortal way
Follows who, this proper way
Dedication full, who thinks ‘me’
Devoted he is, very dear to me.

శ్రద్ధ నెవ్వారు పరమలక్ష్యముగ నన్నె
సతము ధర్మబోధామృత సమము గాగ
భక్తితో నుపాసింతురో వారె నాకు
పార్థ! నిశ్చల ప్రేమైక పాత్రులు గద!

# శ్రద్ధ - ప్రేమ

బాధ్యత గల నాయకుడు తన ప్రేమ సహచరులకు స్పష్టంగా నిస్సందేహంగా తెలియజేస్తాడు. సహచరులు అర్థం చేసుకొని శ్రద్ధాసక్తులతో సక్రమ మార్గాన్ని అనుసరించినప్పుడు నాయకుడు అభినందించటమే కాక శాశ్వతంగా వారికి కృతజ్ఞతాభివందనాలు చేస్తాడు.

నాయకునకు సహచరులకు మధ్య ఉన్న ప్రేమానుబంధం సుస్థిరమైంది. ఆ ప్రేమ సహచరులను ఆవేశపరిచి శాశ్వతత్వాన్ని సాధిస్తుంది.

బాధ్యతాయుత నాయకునకు శ్రద్ధాసక్తులు గల సభ్యుడు పరమ మిత్రుడు.

**శ్రద్ధాసక్తులు ప్రేమను పుట్టిస్తాయి.**
**ప్రేమ శ్రద్ధాసక్తుల్ని సృష్టిస్తుంది.**

**XXIV**

# హృదయపూర్వక నాయకత్వం

జ్యోతిషా మపి తజ్జ్యోతిః
తమసః పర ముచ్యతే
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం
హృది సర్వస్య నిష్ఠితమ్. - XIII క్షేత్రక్షేత్రజ్ఞ విభాగ యో-18

Light of lights shines everywhere
Beyond all darkness, bright everywhere
Knowable, knowledge and its goal
Seated all hearts, ultimate goal.

వెలుగులకు వె; ల్గవిద్య కవ్వలిది యగుచు
జ్ఞేయమౌ జ్ఞానగమ్యంబు; చీకటులను
కాల్చి, సర్వభూత హృదయ కమల సంస్థి
తంబుగా నుండు నాదు రూపంబు కనుము.

# హృదయపూర్వక నాయకత్వం

బాధ్యతాయుత నాయకుడు సహచర జనులతో కలిసిపోయే పద్ధతి విశిష్టంగా ఉంటుంది. అతడు సహచర జనుల బుద్ధి, తర్కం, పనిపద్ధతులు, ఆలోచనాస్థాయి మాత్రమేకాక వారి అంతరంగ మూలాల్లోకి పోయి వారందరి హృదయాలతో కలసిపోతాడు.

హృదయస్థాయిలో కలసిపోయినప్పుడు – ఆ విధంగా వారితో అంగీకారం కుదిరినప్పుడు అతడు సహచరుల సంపూర్ణ సమైక్యం సాధించినట్లే.

హృదయాలు కలసినప్పుడు సానుభూతి ప్రకంపితమైన స్నేహ ప్రేమల వాతావరణం సంస్థ అంతటా వ్యాపిస్తుంది.

హృదయంగమ సహచరజనం హృదయంగమమైన పనితో హృదయపూర్వక సుఖాన్ని అనుభవిస్తుంది.

జనహృదయాల్లో నెలకొని ఉన్న పరస్పర ప్రేమయొక్క ప్రాణకళయే అంతరంగజ్యోతి.

ఇది జ్ఞానం. అవశ్యం తెలుసుకోవలసింది. జనుల హృదయాల కలయిక వారిని సమాన భాగస్వాముల్ని చేస్తుంది. జ్ఞానలక్ష్యం ఈ సమానత్వమే.

ఆ విధంగా బాధ్యత గల నాయకుడు, బాధ్యత గల సహచరులు ఒకటిగా మారి చేతులు కలిపి, అడుగులు కలిపి, తలలు కలిపి, హృదయాలు కలిపి కార్యనిర్వహణ కొనసాగిస్తారు.

***సమైక్యం, సౌఖ్యం అనేవి కార్యనిర్వాహక సంఘ నిధి నిక్షేపాలు.***
***చేతులు + కాళ్లు + తలలు + హృదయాలు = సుఖవంతమైన సమైక్య మానవత్వం.***

## XXV

# స్వేచ్ఛాధికారం ప్రసాదించటం

ఇతి తే జ్ఞాన మాఖ్యాతం
గుహ్యా ద్గుహ్యతరం మయా
విమృ శ్యైత దశేషేణ
యథేచ్ఛసి తథా కురు. - XVIII మోక్షసన్న్యాస యో-63

This knowledge was decalred to you
Secret of secrets by me to you
Reflection upon it now fully do you
As per your choice may act you.

జ్ఞానరూపంబు, బహురహస్యంబునైన
విపులములగు గీతాశాస్త్ర విధులు నీకు
తెలియజెప్పితి; సర్వమ్ము తెలిసికొనుచు
ప్రీతిమై యథేచ్ఛగ ఆచరింపు మింక.

# స్వేచ్ఛాధికారం ప్రసాదించటం

బాధ్యత గల నాయకుడు సహచర సభ్యులకు ఇష్టప్రకారం నడిచే స్వేచ్ఛను రూఢిపరుస్తాడు.

అతడు వారికి సంపూర్ణజ్ఞానం, సమాచారం, భావాలు, కర్తవ్య నిర్వహణ పద్ధతి తెలియజెప్పినా ఏది ఎట్లా చేయాలనే స్వేచ్ఛ వారికే వదలిపెడతాడు. అతడు సభ్యునకు అతని ఆలోచనానుసారంగానే చెయ్యవలసిందని చెపుతాడు. అనేక కార్యపద్ధతుల్లో ఏది ఉత్తమమైందో తేల్చుకొనే తుది నిర్ణయం అతనికే వదలిపెడతాడు. ఆవిధంగా నిజమైన నాయకుడు సహచరులమీద బలవంతంగా తన అభిప్రాయాలను రుద్దని పద్ధతి అవలంబిస్తాడు. కాని వివిధ కోణాల్లో కార్యనిర్వహణరీతుల్ని సూచిస్తాడు. అయితే ఏరీతిని ఎన్నుకోవాలో అది వారికే వదలిపెడతాడు. కర్తవ్య నిర్ణయ స్వేచ్ఛ రూఢిగా ఇవ్వటమంటే అధికార మప్పగించటమే.

అప్పగించిన పని ఎట్లా పూర్తిచేయాలో నిశ్చయించే అధికారం ఇవ్వటమంటే ప్రాతినిధ్యాధికారం అప్పగించటమే.

అధికారం అప్పగించటమంటే 'ఏ పనిచేయాలి? ఎట్లా చేయాలి?' అనేది నిశ్చయించే అధికారం కూడా అప్పజెప్పటమే.

బాధ్యతాయుత నాయకుడు స్వేచ్ఛాధికారం ఇవ్వగా దాన్ని పొందిన సహచరులు సరైన పనిని సరైన పద్ధతిలో చేసే అధికారాన్ని పొందినారన్నమాట. అట్లా అధికారం పొందిన సభ్యులు క్రమంగా తమంత తామే బాధ్యతాయుత నాయకులౌతారు. ఇక అప్పుడు ఆ సభ్యులకు నాయకునకు మధ్య ఏవిధమైన భేదం లేదన్నమాట.

*అంకితభావం గల సభ్యులకు అధికార మివ్వటమనేది*
*వారిని బాధ్యతాయుత నాయకులనుగా రూపొందించటమే.*

XXVI

# చివరి సూచన

సర్వధర్మాన్ పరిత్యజ్య
మా మేకం శరణం వ్రజ
అహం త్వా సర్వ పాపేభ్యో
మోక్షయిష్యామి మా శుచః. - XVIII మోక్షసన్న్యాస యో-66

Leaving fully all other ways ye
Take shelter only in one
Removing difficulties all; whole lot
Freedom gives me you grieve not.

కర్మరూప ధర్మమ్ములు కట్టిపెట్టి
నన్నె శరణంబు నొందుము నరుడ! ఇంక;
సర్వపాప విముక్తియు సాధ్యమగును
దీనిగూర్చి విచారంబు మాను పార్థ!

# చివరి సూచన

బాధ్యతాయుత నాయకుడు సంఘసభ్యులకు నిశ్చయాత్మకంగా రూఢిపరిచే అంశం ఒకటి ఉంది. అదేమంటే–వారు చేపట్టిన పని సర్వం విఫలమైతే సంఘనాయకుడుగా ఆ వైఫల్యాన్ని తనకు కూడా అన్వయించుకోవటమే కాక ఆ సమస్యలన్నిటికీ తాను పరిష్కారం కనుగొంటాడు.

ఆ విధంగా బాధ్యతాయుత నాయకుడు సంపూర్ణ ప్రేమాధికార విశ్వాసాలు సంఘసభ్యులకు అందించటమేకాక ఫలాఫలాలకు చరమబాధ్యతను తనపైన వేసుకొంటాడు. బాధ్యతను ఎప్పుడూ ప్రక్కకు నెట్టడు. సభ్యులకు ఏవిధమైన ఊత మివ్వాలో అది యిచ్చి వారికి ఆధారంగా నిలబడతాడు.

ఈ విధంగా తిరిగి యిచ్చిన ధైర్యంవల్ల సంఘసభ్యులు ధైర్యం చేదుకొని కార్యనిర్వహణ బాధ్యత తమంత తామే చేపట్టి, సమస్య లన్నిటినీ ఎదుర్కొని, తగిన పరిష్కారాలు కనుగొని పని పూర్తిచేస్తారు.

ఇది ఎట్లా సాధ్యమో సంఘ సభ్యులకు తెలుసు. తమ ప్రారంభ ప్రయత్నాలు ఇతరేతర ప్రయత్నాలు అన్నివిధాల కొనసాగిస్తూ చరమదశలో మాత్రమే నాయకునకు నివేదించుకోవాలి.

నాయకుని హామీ భీమావలె పనిచేస్తుంది. సభ్యుల మనస్సుల్లో అనుస్యూతమైన ఒక భావన ఉంది. అదేమంటే – సర్వం కోల్పోయినా ఏమీ కోల్పోయినట్లుకాదు. నాయకునివల్ల వారికి అటువంటి ధైర్యం సమకూడింది.

ఈ ధైర్యం వల్లనే సంస్థ ఏమీ కోల్పోవటం జరగదు. అంతా 'లాభసాటి'గానే ఉంటుంది. ధైర్యము, దృఢనిశ్చయమే బాధ్యతాయుత నాయకత్వానికీ, సభ్యులకూ, సంఘ విజయానికీ పునాదిరాయి.

**దారి లేనప్పుడు నాయకుడే దారి.**

# XXVII

# విజయవంతమైన సమాజం

యత్ర యోగేశ్వరః కృష్ణో
యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీ ర్విజయోభూతిః
ధ్రువా నీతి ర్మతి ర్మమ - XVIII మోక్షసన్న్యాస యో-78

Where there is krishna the great master
Where there is Arjuna the great achiever
There prosperity, success, policy, right
There is also growth that is my right.

ఎచట యోగేశ్వరుండైన కృష్ణు డుండు
ఎచట ధానుష్కుడై పార్థు డెదిరి నిల్చు
అచ్చటే విజయశ్రీలు యశము నింపు
నిశ్చితంబైన యిదియె నా నిర్ణయంబు.

# విజయవంతమైన సమాజం

సక్రమమైన నాయకునితో సక్రమమైన సాధకుని పొత్తు, సక్రమమైన మార్గదర్శకునితో అంకితభావంకల శ్రామికుని పొత్తు ఒక ఆదర్శప్రాయమైన కలయిక. అది అభివృద్ధికి, విజయానికి సక్రమయోచనకు, మంచి ఉన్నతికి దోహదకారి.

అనుచరజనం లేనిదే నాయకుడు తన దృష్టిని కార్యరంగంలో ప్రవేశపెట్టలేడు. నాయకత్వం లేని జనానికి మార్గదర్శకత్వం లేదు. ప్రయోజనకరమైన నాయకత్వపు మార్గదర్శకత్వం, చైతన్యం, సక్రమదృష్టి, ఉద్యమస్ఫూర్తి – ఈ అన్నింటి కలయిక ఉత్తమోత్తమం. నాయకుడు ద్రష్ట అయినప్పుడు కార్యస్థుడు ప్రయత్నశీలి అవుతాడు.

బాధ్యతగల నాయకుడు మార్గదర్శకదీపం కాగా కార్యస్థుడైన సాధకుడు కదలి ముందుకు పోయే యంత్రశకట మౌతాడు. శక్తిమంతమైన ఈ శకటం తనకు దారిచూపే బృహద్దీపపు వెలుగుల్లో గొప్ప పురోగతి సాధిస్తుంది.

నాయకుడు, సహచర జనం కలసి విజయాభ్యుదయాలను మాత్రమేకాక మంచి అభివృద్ధినీ, ఉత్తమ నీతినీ స్థిరపరచాలి.

మంచి అభివృద్ధి అంటే – పురోగతి, వికాసం, వివిధ విభాగాల పెరుగుదల సర్వాంగీణ సౌభాగ్యం సాధించట మన్నమాట. దీన్ని సాధించేది సక్రమ సిద్ధాంతం. సమైక్యంతో, స్పష్టమైన దార్శనికోద్యమాలను గూర్చి ఆలోచించటమే సక్రమ సిద్ధాంతం.

సమన్వయభావం స్పష్టత అనేవి అటు ముందుచూపు ఇటు లోపలిచూపు కలిగి సర్వాంగీణ సంక్షేమాన్ని రూఢిపరిచే ప్రాథమిక సాధనాలు.

***మార్గదర్శకత్వం + ధైర్యచేతన = సమన్వయసమైక్య పురోగతి.***



# 'సాహిత్యబ్రహ్మ' డా॥ వి.వి.యల్. నరసింహారావు

## జీవిత - సాహిత్య విశేషాలు

| | | |
|---|---|---|
| పూర్తి పేరు | : | వాసిలి వేంకట లక్ష్మీనరసింహారావు |
| జననం | : | 1930 జూలై, 10వ తేది |
| జన్మస్థలం | : | చేబ్రోలు, గుంటూరు జిల్లా |
| జననీ జనకులు | : | వాసిలి వేంకట సుబ్బమ్మ-కోటిలింగం గార్లు |
| విద్యావిశేషాలు | : | ఎం.ఏ. (తెలుగు భాషాసాహిత్యాలు) 1954<br>మద్రాసు విశ్వ విద్యాలయం, మద్రాసు<br>పి.హెచ్.డి.- శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి, 1974<br>విషయం : 'నన్నయ కవిత్వము : అక్షర రమ్యత' |
| పరిశోధనకు పురస్కారం | : | 1975 సెప్టెంబర్ 26వ తేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు జి.వో. (ఆర్.టి.) నెం. 1472 ప్రకారం - రాజమహేంద్రవర కవిపండిత సమక్షంలో - నవరత్నస్థగిత స్వర్ణకంకణ బహూకృతి. |
| ఉద్యోగ విశేషాలు | : | 1) 1954 నుండి 1979 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ప్రభుత్వ కళాశాలల్లో ఆంధ్రశాఖాధిపతిగా ఉపన్యాసకపదవి.<br>2) 1979 నుండి 1981 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రేడ్-1 డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ పదవి.<br>3) 1981 నుండి 1988 వరకు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయ పరిశోధన సంస్థ డైరెక్టరు పదవి.<br>4) 1988 నుండి 1992 వరకు - తెలుగు విశ్వవిద్యాలయములో ప్రచురణాధికారి, విజ్ఞాన సర్వస్వ ఆంధ్రాంగ్ల సంపుటుల రచనా సంకలనకర్త పదవి.<br>5) 1992 - 1993 బ్యాకింగ్ సర్వీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (బి.ఎస్.ఆర్.బి.) సెలెక్షన్ ప్యానెల్ ఛైర్మెన్ పదవి.<br>6) 1993 నుండి 1994 వరకు<br>    1) సెకండరీ విద్యా డైరెక్టరేట్ నియమానుసారం తెలుగు పాఠ్యపుస్తకాల రచనాసంపాదకత్వం. |

2) తెలుగు అకాడమీ-నిఘంటువులు, ఇతర ప్రామాణిక గ్రంథాలకు సంపాదకత్వం.

7) 1994 నుండి 1999 వరకు - భారతకేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ (మానవ వనరుల వికాసశాఖ)లో -

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలు పాండిచ్చేరి, లక్షద్వీప్ ప్రాంతాలకు - జాతీయ సార్వత్రిక విద్యాలయ (National Open School's) రీజనల్ డైరెక్టర్ పదవి.

8) 1992 నుండి నేటి వరకు - ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మదాయశాఖ అనుమతితో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కందిమల్లయపుర మతాధిపతుల నియోగానుసారం మఠం ఆస్థానకవి పదవి.

9) 1996 జూలై మాసంలో అమెరికా తెలుగు అసోసియేషన్ ఆహ్వానంపై హూస్టన్ నగరంలో 'భారతంపై తీర్పు' అనే సాహిత్య రూపకంలో కౌరవపక్ష న్యాయవాది పాత్రలో మహాజనాన్ని రంజింపజేశారు.

ఇంతేగాక అనేక ప్రామాణిక విద్యాసంస్థలు, సాహిత్యసంస్థలు, సంఘ సేవాసంస్థలు మొదలైన వాటి ద్వారా నిరంతర భాషాసాహిత్యసేవ, సంఘసేవ. రాష్ట్ర రాష్ట్రేతర దేశవిదేశ సాంస్కృతిక సంస్థల నుండి అనేక సమ్మాన పురస్కారాలు అందుకోవటం జరిగింది. 2001 సం॥ గుంటూరులో ఆం.ప్ర. ప్రభుత్వ సాంకేతిక విద్యా సహాయామాత్యుల చేతి మీదుగా సువర్ణ గండపెండేరబహుకృతి. గండపెండేరదాత శ్రీ అత్తలూరి నాగభూషణం గారు. కడప సి.పి. బ్రౌన్ సాహిత్య పరిశోధన కేంద్ర సమ్మానం 1998లో. 2000-2001 తెనాలి రుద్రకవి సాహిత్యపీఠం రజితకిరీట పురస్కారం.

భాషాసాహిత్య రచనలు :

1. సంప్రదాయ పద్యకావ్యాలు : 1) ఆనందభిక్షువు-అస్పృశ్యతానిరసనం, విశ్వప్రేమ ప్రబోధిస్తుంది. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు మొదలైన మహాకవి పండితుల ప్రశంస లందుకొన్న కావ్యం. భాషాప్రవీణాది పరీక్షలకు పాఠ్యగ్రంథం. 1963 ప్రథమ ముద్రణం, 1973 ద్వితీయ ముద్రణం 2004లో తృతీయ ముద్రణం

2) అంతర్వాణి (Voice of Silence) 1964

3) అనేక కవిపండితులను ప్రశంసిస్తూ వ్రాసిన పద్య ఖండికలు. 1954 నుంచి నేటి వరకు

4) ఆకాశవాణి, దూరదర్శన్‌లలో ప్రసారమైన అనేక పద్యరచనలు. 1956 నుండి నేటి వరకు

5) సత్యశాయి – పద్యకృతి 1981

2) విమర్శ రచనలు : 6) నన్నయకవిత్వము : అక్షరరమ్యత, సిద్ధాంతవ్యాసం శ్రీ దివాకర్ల వేంకటావధనిగారు మొదలైన కవిపండిత విమర్శకుల ప్రశంస లందుకొన్న బృహద్గ్రంథం. 1977

7) వసుచరిత్రతత్త్వం : రామరాజభూషణ కవితా వివరణ. అనేక పండిత పరిషత్తుల సమ్మానాలు అందుకొన్న గ్రంథం 1970

8) 'వినరాసుమతీ' – బద్దెన విరచితమైన సుప్రసిద్ధ సుమతి శతకానికి సుజనరంజనీవ్యాఖ్య. 1976

9) వివిధ సంస్కృతాంధ్రకవుల రచనలపై విమర్శవ్యాసాలు (భారతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి మొదలైన వాటిలో ప్రచురితాలు) 1953 నుండి

కథలు : 10) పిల్లల రేడియోకథలు, వ్యాసాలు – (ఆకాశవాణిలో ప్రసారితం) 1970

11) మమత, తమసోమా, భర్తమార్కండేయు, కొడిగట్టిన దీపం, విషాదకోణార్క మొదలైన కథలు (భారతి మొదలైన మాసపత్రికల్లో ఆంధ్రప్రభ, స్వాతి మొ॥ వారపత్రికల్లో ప్రచురితం, 1957 నుండి

నవలలు : 12) 'రాగబంధాలు' మొదలైన నవలలు. 1974

నాటకాలు : 13) ప్రతిమ : భాసుని సంస్కృత రచనకు తెలుగుసేత

14) దూతవాక్యం : భాసుని సంస్కృత రచనకు తెలుగుసేత. ఆకాశవాణిలో ప్రసారితం. 1976

15) నిషాపురం : (ఉమర్ ఖయ్యాం జీవితం) ఆకాశవాణిలో ప్రసారితం. రంగస్థలనాటకంగా రచయితే ఉమర్ ఖయ్యాం పాత్ర ధరించారు. 1956

16) నాగబసివి : (బసివి సంప్రదాయాన్ని నిరసించే చారిత్రక నాటకం) 1973

17) ధర్మఖడ్గం : (విశ్వనాథనాయకుని ధర్మవీర చరిత్ర – నాటకం) ఆకాశవాణిలో ప్రసారితం 1974

18) గమ్యం : (సాంఘిక నాటకం) ఆకాశవాణిలో ప్రసారితం 1980

19) శుక్రశాపం : (మద్యనిషేధం ప్రబోధించే సాంఘిక నాటకం)

20) ధర్మవీరులు : 1990

బహుమతులందుకొన్ని నాటకాలు : 21) విద్యారణ్య వీక్షణం : (1992 – ఉత్తమ నాటక రచనకు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారమందుకొన్ని నాటకం) (విద్యారణ్యుల కాలంనాటి చారిత్రక వస్తువు)

22) కుతుబ్‌షా దర్బార్ : 400 ఏళ్ల హైద్రాబాద్ చరిత్ర

ఆం.ప్ర. సాంస్కృతిక శాఖ సమ్మానించిన ద్విభాషా నాటకం. ఆకాశవాణిలో దూరదర్శన్‌లో ప్రసారితం, ప్రదర్శితం 1992

23) కృష్ణాపుష్కర సందర్భంలో ఆం.ప్ర. సాంస్కృతికశాఖ ప్రచురించిన 'కృష్ణాతీరంలో వర్ధిల్లిన తెలుగు సంస్కృతి' (చరిత్ర గ్రంథం) 1992

24) గోదావరి పుష్కారాలు – 2003

25) కాళీమకుటకందములు : స్వామి శ్రీవీరబ్రహ్మేంద్ర పద్య రచనకు యోగరంజనీ వ్యాఖ్య.

26) వీరకాళికాంబా శతకం : స్వామిశ్రీ వీరబ్రహ్మేంద్ర పద్య రచనకు వ్యాఖ్యారూప పరిష్కారం 2003

ఆంగ్లరచనలు : 27) Chilakamarti Laxminarsimham (Monograph in English and Telugu Published by Central Academy, New Delhi) 1990, 2003

28) Swami Sri Veerabrahmendra (Monograph on Brahmamgaru) 1889

29) Prefatory Forewords to the publications of A.P. Govt. Oriental Manuscript Library Research Institute (about 25 works in English, Telugu, Sanskrit, Persian & Arabic Languages)

సంపాదిత రచనలు : 30) ఉదయనోదయము

31) తారకబ్రహ్మారాజీయము

32) కవిచింతామణి – లాక్షణిక గ్రంథం

33) ఆర్ష కుటుంబము

34) నహుష్ – హిందీ నాటకం

35) యోగసక్తాపరిణయము – పద్యకావ్యం

36) భార్గవపురాణము – పద్యకావ్యం

37) అకారాది అమర నిఘంటువు – నిఘంటువు

ఇంకా అనేక సాహిత్యగ్రంథాలకు ప్రామాణిక పీఠికలు (1981 నుండి నేటి వరకు)

# BIO DATA OF
# GURUJI SHRI G. NARAYANA

**As Perceived with complete Humbleness and Devotion**

**By**

**H. R. Upadhyaya**

**Original Written on 16.02.1991 - Updated on 03.03.2005**

**BHAVNAGAR**

| | | |
|---|---|---|
| ***NAME*** | : | GURUJI<br><br>George Newman<br>I,U,V.W. (Eye, You, We, Double You)<br>Younivarsal Human<br>Guiding, Understanding, Renewing and Uplifting. |
| ***ADDRESS*** | : | World, Nature, Light and Lord<br>Tree, Traveller, Human and Divinity<br>Dedication, Sincerity Honesty and Nobility. |
| ***DATE OF BIRTH*** | : | Each and Every Moment, Day, Season, and Age by Age. |
| ***WEIGHT*** | : | Elemental, External, Internal and Universal Consciousness. |
| ***HEIGHT*** | : | Satyam, Shivam, Sundaram and Anandam. |
| ***MARITAL STATUS*** | : | Married to the Graceful, Joy sharer, Kind and Harmonious better half. |
| ***NATIONALITY*** | : | Local, National, Global, Cosmic. |
| ***RELIGIOUS PRACTICES*** | : | Positive, Helpful, Truthful and Responsible. |
| ***QUALIFICATIONS*** | : | I) Quality, Quantity, Cost and Time.<br>II) Positive, Active, Timely, Effective.<br>III) Devotion, Action, Mission, Vision<br>IV) Mother, Father, Teacher and Grand Father. |
| ***SPECIALIZATION*** | : | I) Starting, Involving, Achieving and Evaluating.<br>II) Introspection, Inspection, Integration and Insight. |

| | | |
|---|---|---|
| ***HOBBIES*** | : | Indian Ethos in Management<br>Living Life Positive<br>Singing Song Supreme<br>Give-Give-Give and Give |
| ***SPORTS*** | : | Team work, Co-ordination,<br>Co-operation and Contribution. |
| ***GAMES*** | : | Stairway to Excellence<br>Dependence to Freedom<br>Humanity to Divinity.<br>Win - Win- Win and Win. |
| ***PLAY GROUNDS*** | : | i) (Domestic) AMA, BMA, RK Mission, IIM<br>ii) (International)<br>■ Human Dimensions of Tomorrow's Business. World Conference for Human Resource Management - Madrid - (1992)<br>■ Vision 2000 Conference at Washington and Chicago (1993)<br>■ Religion : Conflict or Peace.<br>University for Peace - Bangkok (2003).<br>■ Spirit at Work Award- Good Leaders Great Leaders International Spirit in Business-Zurich (2004) |
| ***LEADERSHIP STYLE*** | : | 1. Responsible Leadership<br>2. Noble Leadership<br>3. Strategic Leadership<br>4. Servant Leadership |
| ***READINGS*** | : | Fire in the 'Belly', Warmth in the Heart, Smile on the Face and Spark in the Head. |
| ***RECREATIONS*** | : | Teams, Books, Masters, Self. |
| ***SOURCES OF INSPIRATION*** | : | AUM(.), Rishis, Prophets and Teachings of All Religions |
| ***ACHARYAS*** | : | ■ Vallabhaacharya ■ Madhvaacharya<br>■ Ramanujaacharya ■ Shankaraacharya |

***GURUS*** : 
- Laxmikantam
- Dr. D.M. Munshi
- Shri Vidya Prakashanandagiri Swamiji
- Veda Vyasa
- Maharshi Patanjali

***ROLE MODELS*** : 
- Bhagavan Buddha
- Arya Chanakya
- Lord Krishna
- Maharshi Ashtaavakra

***OCCUPATION*** : 
- Parahita Chinta (Noble Thoughts)
- Paropakar (Noble Contributions)
- Pramodabhav (Noble Relations)
- Pratigna (Noble Determinations)
- Prashant (Noble Peace)

***ACHIEVEMENTS*** : 
- Break through Ideas for Leadership in the New Millennium.
- Eightway Wealth
- Harmony in Family & Life Partnership
- Spirituality in Management

***DISCIPLES*** : Elders, Adults, Youth and Children

***TEN COMMANDMENTS TO THE DISCIPLINES :***

1. Be Positive, Active, Timely, Effective.
2. Earn Self-respect and Others' Respect through Self Discipline.
3. Be in Time, Extend Love, See Truth and be Responsible.
4. Rise from Transporting to Translating to Transforming to Transcendence.
5. Let your Prayer include D.O.G. (Dis-Organised-Group) to G.O.D (Group-Organisation-Direction).
6. Change yourself first and endeavour to change the World next.
7. Move from confrontation to collaboration Animosity to Alliance, Conflict to Cooperation and achieve excellence in your professional.
8. Serve Horizontally and Deserve Vertically.
9. Be Excellent with Quality, Purity Clarity and Unity.
10. TEN TYAKTENA BHUNJITHAHA.

**THIS IS THAT - THIS (NAR) IS THAT (NARAYANA)**

# ధన్యవాదములు

1. ఆత్మ చైతన్యానికి మొదటినించి ప్రేరణనిచ్చిన తల్లిదండ్రులు శ్రీమతి సీతమ్మ శ్రీ రామన్న గార్లకు.

2. దివ్యానుభూతిని బాల్యంనించి దినదినము అనుభవం చెయించిన మంత్రపురి మంథెన్న వాతావరణము.

3. లోనవున్న చైతన్యానికి జ్ఞానతైలం పోసిన గురువులు శ్రీ చక్రపాణి, శ్రీ లక్ష్మీకాంతం, శ్రీ గంగా రాజేశ్వరరావు, శ్రీ బాలసుబ్రహ్మణ్యం, శ్రీ డి.యం. మున్షీ, డా॥ రాజారామ్ మరియు ఎందరో ఎందరో గురువు గారలకు.

4. చైతన్యమార్గంలో సహగామినియై సంగీతంలో సాయుజ్యానాందాన్ని అంది, సౌందర్యలహరిని గూర్చి చెప్పి ప్రేరణ కలిగించిన జీవన భాగస్వామిని సుజనాదేవి గారికి.

5. చైతన్యమార్గంలో వెలుగు కనిపించనప్పుడు నా చేతులలో కాళేశ్వర ముక్తేశ్వర లింగములనుంచిన శ్రీ రామన్న అన్న గారు మరియు ప్రమీలమ్మ గారికి.

6. గీత గురించి తెలిపిన అన్నగారు రాధాకృష్ణ గారికి, తరువాత గీతామకరందం నా చేతిలో పెట్టిన గోపాల్‌కిషన్ బావ గారికి.

7. చైతన్యప్రభను వెలిగించ చేసిన గురువు గారు శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల వారికి.

8. చైతన్యానుభూతిని లోన కలిగింప చేసిన విపశ్చనాచార్యులు శ్రీ సత్యనారాయణ్‌గోయంకా గారికి.

9. చైతన్య ప్రభను కార్యరంగంలో అమలుపరిచిన శ్రాఫ్, జున్‌జున్‌వాలా, భోగలే, ధారోడ్, సరయ్యా, దయాల్, నిడదవోలు, శేర్ మరియు షహాని పరివారలకు.

10. చైతన్యప్రభను ప్రజలకు అందించటంలో సహచరులు స్వామీ జితాత్మానంద, డా॥ నాగం ఆత్రేయ, సురేశ్ పండిత్, ప్రభాకర్‌తోసర్, హస్‌ముఖ్ ఉపాధ్యాయ, అజిత్‌బచ్చావత్, జయశ్రీపట్‌వర్ధన్, గజానన్ తామన్, శ్యామ్‌సుందర్, జితేంద్రజోహార్ గారలకు.

11. చైతన్య సందేశాలను పుస్తక రూపంలో, సభారూపంలో ప్రజలకు పంచిపెట్టటానికి ఎంతో సహకరించిన అహమ్మదాబాద్ మానెజ్‌మెంట్ అసోసియేషన్, బరోడా మానేజ్‌మెంట్ అసోసియేషన్ వారలకు.

12. గీతా చైతన్యాన్ని ప్రసరించ చేసిన శ్రీ చిన్మయానంద స్వాముల వారికి, చిన్మయ మిషన్ వారికి, శ్రీరామకృష్ణ మిషన్ వారికి.

13. సేవయే చైతన్యము, మానవ సేవయే మాధవ సేవ అని అక్షరాల నిరూపింపచేసిన వివేకానంద రిసర్చ్ అండ్ ట్రేనింగ్ సెంటర్, శ్రుజన్, శ్రాఫ్ ఫౌండేషన్ ట్రస్ట్, సమర్ధ వికాస్ ట్రస్ట్ వారలకు.

14. మానవ సేవయే మాధవ సేవ అనే చైతన్యాన్ని మంథెనలో ప్రత్యక్షంగా ఆచరించి చూపుతున్న శ్రీ సీతారామ సేవాసదన్‌కు మరియు శ్రీ లక్ష్మణ్‌రావు, శ్రీ చంద్రశేఖర్, శ్రీ ఆనందరావు, శ్రీ మురళీధర్, శ్రీ విఠల్‌శ్రీప్రసాద్, శ్రీ మురళీధర్, శ్రీ శ్యామ్‌సుందర్, శ్రీ రామేష్‌కుమార్, శ్రీమతి సుమతి, శ్రీమతి అరుణ, శ్రీమతి రాధ గార్లకు మరియు ఆధ్యాత్మ సామాజిక సాంఘిక సాంస్కృతిక సేవ చేస్తున్న వరంగల్‌లోనున్న శ్రీ మంత్రకూటగాయత్రీ వైదిక సంస్థ వారి శ్రీ మార్కండేయ, శ్రీ రాధాకృష్ణ, శ్రీ రాధాకృష్ణ, శ్రీ చంద్రమౌళి, శ్రీ చంద్రశేఖర్, శ్రీ లక్ష్మినారాయణ, కమిటీ సభ్యులు మరియు సభ్యులందరికి.

15. చైతన్య మార్గంలో సహచరులు సోదరులు "శివానందలహరి" ద్వారా చైతన్యధార కురిపించిన శ్రీ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారలకు.

16. చైతన్య సాహిత్య సంగీత మార్గంలో సహకారులు సహచరులు శ్రీ హరి శివకుమార్ గారు, శ్రీ బాజీరావు గారు, శ్రీ లక్ష్మణమూర్తి గారు, శ్రీ జనమద్ది హనుమత్‌శాస్త్రి గారు, శ్రీ రామారావు గారలకు.

17. బాధ్యత గల నాయకత్వం ప్రకాశం చేస్తున్న శ్రీ సీతారామ సేవాసదన్ కార్యకర్తలకు.

18. చక్కగా, అందంగా ముద్రించిన సత్యనారాయణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కరీంనగర్ వారికి శ్రీ జక్కని కిషన్, జక్కని ప్రభాకర్ గారలకు మరియు కంప్యూటర్ డిజైన్ చేసిన బి. వెంకటరమణ, వారి సహచరులకు

అనేక ధన్యవాదములు.

***- నారాయణ, నరసింహారావు***

1. క్రుంగిపోతున్న సమయంలోనే ధైర్యోత్సాహం శక్తినిస్తుంది.
2. ఇంతకూ వివేక మంటే ఏమిటి? ఏం జరిగిందో దాన్ని అంగీకరించటం, ఏం జరగలేదో దాన్ని గూర్చి ఆందోళనపడకపోవటం.  ఇక్కడ వివేక మంటే ఇదే.
3. ఇచ్చి పుచ్చుకో.
4. నాయకత్వమంటే ఆచరణాత్మకమై మార్గదర్శకం కావటమే.
5. స్వయం కృషే నాయక చిహ్నం.
6. వివేకవంతులు అవివేకుల్ని ప్రయత్నపూర్వకంగా మృదువుగా పైకి లేవనెత్తుతారు.
7. ఉపద్రవ పేటికకు తాళపుచెవి నాయకుని ఆత్మప్రేరణే.  ఉపద్రవంలో నాయకుడు బాధ్యత స్వీకరించటంద్వారానే ఆవిర్భవిస్తాడు.
8. బాధ్యతాయుత నాయకుడు తప్పులు దిద్ది ఒప్పుల కుప్పల్ని కాపాడుతాడు.
9. జ్ఞానాగ్నిలో పదునుతేలిన కార్యం సుసంపన్నకార్యం.
10. జ్ఞానంవల్ల నీకు అక్షరజ్ఞానము, అనుభవం వల్ల అర్థజ్ఞానము కలుగుతాయి.
11. అంకితభావం కల నాయకునకు అంకితభావం కల అనుయాయులు లభిస్తారు.
12. సందేహంలేని భాగస్వామి కళంకంలేని కార్యస్థుడే.
13. జ్ఞాన సమన్వితమైన ఏకాగ్రత శ్రేష్ఠతా సంసిద్ధికి సరైన దారి.
14. మనస్సును గూర్చి ఆలోచించు; నీకు నీవే నిజమైన నేస్తం కావాలి.
15. సమానత్వ మనేది గొప్పగుణం.
16. అక్రమ కార్యసాధనలో సాఫల్యం పొందటంకంటే - సక్రమమైన సత్కార్య సాధనలో వైఫల్యం పొందటమైనా మంచిదే.
17. నాయకత్వమంటే - జట్టుగా కూడిన సహచరులను విలువగల సంఘంగా రూపొందించటమే.
18. పర్యవేక్షణ అంటే ఉన్నత దృష్టితో చూడగలగటమే.
19. ఉద్యోగ మనేది నియోగింపబడేది.  పాత్ర అనేది అవసరానుసారంగా పోషించేది.
20. సమానంగా పంచుకోవటం, జాగరూకత వహించటం ప్రజాక్షేమం కోసమే.
21. బాధ్యతాయుత నాయకునకు ఉద్దేశాలు ముఖ్యం; పర్యవసాన ఫలితాలుకావు.  భక్తితో చేసిన పని భగవత్పూజవంటిదే.
22. దర్శనం అసాధ్యాన్ని దర్శిస్తుంది.  కర్తవ్యం దాన్ని సుసాధ్యం చేస్తుంది.
23. శ్రద్ధాసక్తులు ప్రేమను పుట్టిస్తాయి.  ప్రేమ శ్రద్ధాసక్తుల్ని సృష్టిస్తుంది.
24. సమైక్యం, సౌఖ్యం అనేవి కార్యనిర్వాహక సంఘ నిధి నిక్షేపాలు.  చేతులు + కాళ్లు + తలలు + హృదయాలు = సుఖవంతమైన సమైక్య మానవత్వం.
25. అంకితభావం గల సభ్యులకు అధికార మివ్వటమనేది వారిని బాధ్యతాయుత నాయకులనుగా రూపొందించటమే.
26. దారి లేనప్పుడు నాయకుడే దారి.
27. మార్గదర్శకత్వం +  ధైర్యచేతన = సమన్వయసమైక్య పురోగతి.


27